The contact person is Ps Pramod Rao Ph 0064696291114.

**Emmanuel City Baptist Church**

Meets at Level 2,536 Queen Street in Auckland City every Sunday from 10.30am

The contact person is Rev Ravi Musuku Ph 006496255994

**Auckland Telugu Church**

Meets at Nazarene Church in Mt.Roskill every Sunday from 9am.

The contact person is Ps Paul Raj Thalluri Ph 006496208595.

**Mizpah Prayer Fellowship**

Meets at Royal Oak Baptist Church in Royal Oak every Saturday from 7pm.

The contact person is Br SAmuel Nelapati Ph 006496240044

**Emmanuel Worship Centre**

Meets at YMCA in MT. Albert every Sunday from 10.30am

The contact person is Br David Nandigam Ph 006496389595

**Immanuel Christ Fellowship**

Meets at Emmanel Child Care Centre in Otara every Saturday from 10.30am.

The contact person is Br Philip Thalapati Ph 006495254328.

**ACT-Family** Organizes Senior- ACT once every 3 months to bring all Senior Citizens together. We have more than 35 senior citizens in Auckland. These events have become a common place for Senior Citizens to come together. and praise The Lord for His goodness in their lives and the lives of their children and grandchildren. Through ACT-Family Meet, we provide opportunity to youth to present their involvement in ministries. It is very encouraging to see so many of youth are so actively involved in various facets of ministry.

I would like to congratulate GTMC for their relentless work in encouraging Telugu Christian families to dwell in unity, globally. We as ACT-Family endeavour to sincerely pray for the activities GTMC and trust in the Lord that He would lead them many more countries to bring all Telugu Christian families together as one 'People group'. May the God's blessings be upon you as you join together to celebrate Global Summit in New Jersey.

**Peter Ravela**

Chairman, ACT-Family

**Founder and Director, Blessed Reformers Music Ministries.**

# తెలుగు నేలపై క్రైస్తవ్యపు కాంతి కిరణాలు

భూగోళంలో క్రైస్తవ్యం కాలూనిన కాలంలోనే భారతావని క్రీస్తుకు ముద్దుబిడ్డగా జనించింది. గోపాలాచారి అనే చరిత్రకారుడు మొదటి శతాబ్దంలోనే క్రైస్తవ్యం భారతావనిని పలకరించిందని పేర్కొన్నాడు. అనాటికే మచిలీపట్టణం ప్రాంతంలో కొంతమంది గ్రీకు క్రైస్తవులు అలెగ్జాండ్రియా నుండి వచ్చి స్థిరపడి నివాసం ఏర్పరచుకొన్నారని తెలుస్తుంది. మసుల అనేది ఒక గ్రీకు చక్రవర్తి పేరని, క్రమేపి అది మచిలీపట్టణంగా పరిగణింపబడిందని కొందరు చెబుతారు. అపోస్తలుడైన తోమా ఈ దేశాన్ని సొవార్తీకరించి ఇక్కడే హతసాక్షి అయ్యాడన్నది చరిత్ర సత్యం.

ఓరుగల్లులోని కాకతీయ రుద్రమదేవిని సందర్శించిన మార్కోపోలో రాణి రుద్రమదేవి సామ్రాజ్యంలో క్రైస్తవ బోధకులున్నారని పేర్కొన్నాడని చరిత్ర చెబుతోంది.

భారతదేశంలో క్రీస్తు విశ్వాసులు తరిగిపోలేదు కానీ సాక్ష్యజీవితం జీవించని కారణంగా క్రైస్తవ్యం నవ్వుల, నిందల పాలౌతూ వస్తోంది. క్రీ.శ. 1000 నాటికి బొంబాయి వద్ద కల్యాణ్, బీహార్‌లోని పాట్నా మెట్రోపాలిటన్ (బిషప్‌ల కేంద్రం) లుగా వున్నాయని చరిత్ర సాక్ష్యమిస్తోంది. ఆకాలంలో క్రైస్తవ జనాభా నాలుగు శాతమని తెలుస్తోంది. మహాత్మాగాంధీ "భారతదేశంలో క్రైస్తవులందరూ క్రైస్తవులుగా జీవించి ఉంటే ఈ దేశమెప్పుడో క్రైస్తవ దేశమైపోయి వుండేది" అని భావించారు.

రోమ్‌లో నున్న పోప్ అధికారానికి, సిరియాలో నున్న పేట్రియార్క్ అధికారానికి వైరం తరతరాలుగా పెరుగుతూనే వుండేది. భారతదేశంలో మొదటిగా స్థిరపడింది సిరియా క్రైస్తవులే. వీరు మలబారు, బొంబాయి ప్రాంతాల్లో ఎక్కువగా స్థిరపడిపోయారు. చరిత్రలో అనేకానేక సంఘటనలు చోటు చేసుకొన్నాక పదహారో శతాబ్దం నుండి క్రైస్తవ మత వ్యాప్తిలో నూతన శకం ప్రారంభమైంది. దీన్నే "మోడరన్ మిషన్స్ ప్రారంభ శకం" అని అంటారు. ఈ మోడ్రన్ మిషన్స్ యుగంలో తెలుగు గడ్డకు లభించిన దైవాశీర్వాదం గూర్చి కొంత అవగాహన.

**లండన్ మిషనెరీ సొసైటి (1805) :** ఆంధ్రావనిలో ప్రప్రథమంగా సువార్త సేవనిమిత్తం పాదం మోపిన మిషనెరీ సంస్థ లండన్ మిషనెరీ సొసైటి. అగస్టస్ డ్రేస్, డి గ్రేంజస్, అనే భక్తవరులు విశాఖపట్టణం కేంద్రంగా చేసుకొని 1804లో పరిచర్య ప్రారంభించారు. వీరు సువార్త పని ఈ దేశంలో కొనసాగాలంటే విద్యా సేవ ప్రాముఖ్యమైనదని గ్రహించి మద్రాస్ ప్రెసిడెన్సీలోనే మొట్టమొదటి ఏంగ్లో - వెర్నాక్యులర్ (ఆంగ్ల - తెలుగు మాధ్యమాల) పాఠశాలను 1844లో విశాఖలో స్థాపించారు. 1847లో బ్రాహ్మణ కులం నుండి క్రైస్తవ్యాన్ని స్వీకరించి, ఆంధ్ర క్రైస్తవ కీర్తనల రచయితలలో అగ్రస్థానాన్ని సంపాదించిన పులిపాక జగన్నాథం కూడా వీరి పాఠశాలలో విద్యనేర్చి, జాన్‌హే గారి జీవిత సజీవసాక్ష్యంతో ప్రభావితుడై ప్రభువునంగీకరించినవాడే. ఈయనే ఎల్.ఎం.ఎస్. చికాకోల్ (శ్రీకాకుళం) శాఖకు నాయకుడై నడిపించాడు.

లండన్ మిషనెరీలు విద్యా వ్యాప్తిలోనూ, వాఙ్మయ వ్యాప్తిలోనూ ఎక్కువ శ్రద్ధ చూపారు. 1840లో వీరితో చేరిన జాన్‌హే అనే మిషనరీ తెలుగు భాషను ఎక్కువగా ప్రేమించి భాషాభివృద్ధికి విశేషమైన కృషి జరిపాడు. ఈ ముగ్గురు మిషనెరీలు కూడా బైబిల్ తెలుగీకరణంలో ప్రముఖపాత్ర వహించారు. ప్రిచెట్, గోర్డన్లు అనువదించిన పాత, క్రొత్త నిబంధనలను పునస్సమీక్షించిన ఘనత జాన్‌హేకు లభిస్తోంది. జాన్‌హే మహాశయుని భార్య అగ్రకుల విద్యార్థినుల నిమిత్తం 1853లో ఒక పాఠశాలను స్థాపించి దానితో పాటు ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాన్ని కూడా నడుపగలిగింది. ఎల్.ఎం.ఎస్. వారి సేవలు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాలలోనే కాక కడప, నంద్యాల, గుత్తి, అనంతపురంలలో వ్యాపించింది. రెవరెండ్ విల్లియం హావెల్ కడప కేంద్రంగా చేసుకొని అపారమైన విద్యాసేవ చేశాడు. 1857 నాటికి 27 బాలుర పాఠశాలలు స్థాపించబడి 419 విద్యార్థులకు సేవలందించాయి. ఆంగ్లేయులతో బాటు 31 మంది తెలుగు బోధకులతో 80 ప్రార్థనా శాలలు పనిచేస్తూండేవి. 3925 మంది విశ్వాసులతో ఎల్.ఎం.ఎస్. పరిచర్య ఉత్తేజ పూరితంగా జరుగుతూండేది. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు కూడా మిషన్ కేంద్రాలయ్యాయి. 1890కి కడప కేంద్రంలోనే 2825 బాప్తిస్మాలు ఇవ్వడం జరిగింది.

1891 ఎల్.ఎం.ఎస్ వారి పరిచర్యలో మరో మైలురాయి అని చెప్పుకోవాలి. ఆ సంవత్సరం టి.వి. కేంప్‌బెల్ జమ్మలమడుగులో ఒక ఆరోగ్య కేంద్రాన్ని స్థాపించగా రెవ. హెచ్. జి. గాఫిన్ కదిరిలో సంఘాన్ని స్థాపించడం జరిగింది. కడప

కేంద్రానికి ఉపశాఖగా 1853లో నంద్యాల సేవ ప్రారంభమైంది. 1881లో గుత్తి కేంద్రము, 1890లో అనంతపురం కేంద్రము స్థాపింపబడ్డాయి. 1910లో ఎల్.ఎం.ఎస్. వారు విశాఖపట్టణంలో పనిని కొనసాగించలేక వారి సేవను కెనడీయన్ బాప్టిస్ట్ వారికి అప్పగించారు. ఎల్. ఎం. ఎస్. వారి ఆస్తులకొరకు కెనడీయన్ బాప్టిస్ట్ వారు వేయి రూపాయలు చెల్లించారు.

**గోదావరి డెల్టా మిషన్ 1836 :** ఇంగ్లండ్ లోని ప్లిమత్ బ్రదరన్ నుండి సువార్త వ్యాప్తి కొరకు వచ్చిన మొదటి మిషనరీలు జార్జ్ బేర్, విలియం బౌడెన్లు పశ్చిమగోదావరి జిల్లాలోని నర్సాపురం స్థావరంగా 1836లో గోదావరి డెల్టామిషన్ స్థాపించారు. వీరు భారతదేశం రావడానికి కారకుడైన వారు అప్పటి గోదావరి బ్యారేజి నిర్మాణకుడైన జనరల్ సర్ ఆర్థర్ కాటన్. ఈ మొదటి మిషనరీలు బహుశా ఆకాలంలోని మిషనరీలందరికంటె ఎక్కువ ఆర్థిక కష్టాలను అనుభవించారు. ఆర్థిక సహకారం అందిస్తామని వాగ్దానము చేసిన స్నేహితులు మాట నిలుపబెట్టుకోక పోవడమే దీనికి కారణం. చాలావరకు ఈ మిషనరీలు ఆర్థర్ కాటన్ చేతనే ఆదరించబడ్డారు. ఒక ప్రక్క ఆర్థిక ఇబ్బందులు, మరో ప్రక్క ఫలితంలేని శ్రమ ఈ దైవ భక్తులను క్రుంగదీయలేదు. వారి భార్యలు కూడా శ్రమలను సమానంగా పంచుకొన్న వీరవనితలుగా ప్రఖ్యాతికెక్కారు. 1842 వరకు ఫలాలకొరకు వేచియుండాల్సి వచ్చినప్పటికిని వీరు క్రుంగిపోకుండా, మరో ప్రదేశానికి తరలిపోకుండా సహనంతో కనిపెట్టారు. చివరకు 1842లో పాలకొల్లులో ఆరుగురు నీటి బాప్తిస్మం ద్వారా ప్రభువును తమ స్వంత రక్షకునిగా అంగీకరించినపుడు వీరి ఆనందానికి అంతులేదు. అప్పటినుండి నిరుత్సాహకరమైన పరిస్థితులు అంతగా చోటుచేసుకోలేదు. పదిహేడు సంవత్సరాల అఖండిత కృషి సల్పి 1853లో బీర్ వడదెబ్బ వలన అసువులు బాశాడు. రేడియో పరిచర్య ప్రింటింగ్ ప్రెస్ పరిచర్య స్కూల్స్ పరిచర్య మీద వీరు దృష్టి సారించారు. ఇప్పటికీ ఈ సంస్థ సేవలు దేశంలో చాలా చోట్లకు ప్రాకాయి. ప్రస్తుత అధ్యక్షులు అనేక కీర్తనలు రాసి తెలుగు లోకం ఉజ్జీవానికి దోహద పడినవారు డా.కె.విల్సన్.

**అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ 1840 :** అమెరికాలోని బాప్టిస్టుల సువార్త ప్రతినిధులుగా మొట్టమొదట భారత గడ్డపై కాలుమోపిన వారు రెవ. సామ్యూల్ డే 1836లో కలకత్తా చేరుకొని కొద్దికాలం విశాఖ, శ్రీకాకుళంలో పనిచేసి 1840లో నెల్లూరు చేరుకొన్నాడు. అదే సంవత్సరంలో రెవ. వాన్ హ్యూసెన్ భక్తుడైన డేతో కలసి పనిలో ముందుకు సాగాడు. గోదావరి డెల్టా మిషనరీల వంటి నిరుత్సాహ పరిస్థితులు వీరికి కలుగకుండానే ప్రాంతవాసులు త్వరగానే సువార్తకు స్పందించారు. మరు సంవత్సరంలోనే ఫలితాలను లెక్కించుకొనే భాగ్యం వీరికి కలిగింది. వెనువెంటనే రోగపీడితులైన ఈ మిషనరీలు ఒకరి తర్వాత ఒకరు స్వదేశం వెళ్ళిపోవాల్సి వచ్చింది. ఎంతో ప్రోత్సహకరంగా అగుపించిన సువార్త పని ఫలాలనీయడం మానివేసింది. 1844 వరకు క్రైస్తవ్యాన్ని అంగీకరించినవారు కేవలం ఎనిమిది మంది మాత్రమే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో అమెరికాలోని మిషన్ బోర్డ్ వారు 1848లోను, తిరిగి 1853లోను భారతావనిలో వారి సేవను విరమించుకోవాలనే ఆలోచనకు వచ్చారు. స్వదేశము నుండి తిరిగివచ్చిన డే మరలా వ్యాధిగ్రస్తుడయ్యాడు. అయితే మరో దైవజనుడైన రెవ. జ్యూవెట్ మిషన్ బోర్డ్ వారితో వాదించి భారతదేశంలో సువార్త పని దేవుడిచ్చిన బాధ్యత కాబట్టి విరమించుకోవడం సరికాదని నచ్చ చెప్పారు. తత్ఫలితంగా బోర్డ్ తమ నిర్ణయాన్ని మార్చుకొని పని కొనసాగించడానికి పూనుకొంది.

1853లో నెల్లూరులో లోన్ స్టార్ బాప్టిస్ట్ చర్చ్ స్థాపించబడింది. లోన్ స్టార్ పేరు పెట్టడానికి కారణం అనేక సంవత్సరాలలో ఏకైక చర్చ్ కావడమే. 1856 మొదటి కన్వెన్షన్ అమెరికన్ బాప్టిస్టులు జరుపుకున్నారు. దరిమిలా భారత దేశ ప్రభుత్వం విదేశీ మిషనరీల మీద విధించిన ఆంక్షల మూలంగా అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పేరు సమావేశం ఆఫ్ తెలుగు బాప్టిస్ట్ చర్చెస్ అని మార్పు చేయబడింది.

**చర్చ్ మిషనరీ సొసైటీ (సి.ఎం.ఎస్.) 1841 :** గుంటూరు కలెక్టరైన శ్రీ జాన్ గోల్డింగ్ హాం. ఇంకా ఈస్ట్ ఇండియా కంపెనీలో అనేక మంది ప్రార్థనలు, వినతుల ఫలితంగా 1841లో చర్చ్ మిషనరీ సొసైటీ రెవ. హెచ్. డబ్ల్యు. ఫాక్స్, రెవ. రాబర్ట్ టర్లింగ్టన్ నోబుల్ అనే మిషనరీలను ఇంగ్లండ్ నుంచి పంపడం ద్వారా చర్చ్ మిషనరీ సొసైటీ వారి సేవ ఆంధ్ర ప్రాంతంలో ప్రారంభమైంది.

వీరు మద్రాసు నుండి అదే సంవత్సరం అక్టోబర్ నెల ఇరవయ్యొనిమిదవ తేదిన మచిలీపట్నం చేరుకొని, దానినే వారి కేంద్రంగా పనికి పూనుకొన్నారు. కృష్ణా గోదావరీల మధ్య భాగాన్ని క్రీస్తు సువార్తతో దర్శించాలనేది వారి ధ్యేయం. ఫాక్స్ సువార్త పనికి, నోబుల్ విద్యా సేవకు తమ్మును తాము అంకితం చేసుకొని వెంటనే పని ప్రారంభించారు.

తత్ఫలితంగా 1843 నవంబర్ 20వ తేదికి ఉన్నత విద్యాభివృద్ధికి అపారమైన కృషి సల్పుతోన్న నోబుల్ కళాశాలకు అంకురార్పణ జరిగింది. అగ్రవర్ణాల బాలుర కొరకు ప్రారంభించబడిన ఈ పాఠశాల 1878 నాటికి ఉన్నత పాఠశాల స్థాయికి ఎదిగింది. 1852లో సి.ఎం.ఎస్. వారి మొదటి విశ్వాసి బాప్తిస్మం తీసుకొన్నాడు. ప్రథమంలో క్రీస్తును అంగీకరించేవారి సంఖ్య ప్రోత్సాహకరంగా లేకపోయినా క్రమంగా ఈ సంఖ్య 1859 నాటికి 200 చేరుకొంది.

అదే కాలంలో, అనగా 1850 ప్రాంతంలో వీరి సేవలు ఖమ్మం మెట్టు ప్రాంతానికి విస్తరింపజేశారు. 1859 మార్చి 9న పాగోలు వెంకయ్య అనే వ్యక్తి కృష్ణాజిల్లాలోని రాఘవాపురంలో బాప్తిస్మం తీసుకోవడం ద్వారా ఫలాలు చూడగలిగి ప్రోత్సహింపబడ్డారు.

పాగోలు వెంకయ్య ప్రభువును అంగీకరించక మునుపు ఒక దొంగలగుంపుకు నాయకుడుగా వుండేవాడు. బాప్తిస్మం తర్వాత వెంకయ్య తన గ్రామానికి వెళ్ళి తన సాక్ష్యంతోపాటు యేసుక్రీస్తులో రక్షణను గూర్చి తన బంధువులకు, గ్రామస్థులకు చెప్పడం ద్వారా అధిక సంఖ్యలో ప్రజలు క్రైస్తవ్యాన్ని స్వీకరించడం మొదలుపెట్టారు. హిందూ సమాజంలో ఉన్న కులాచార ప్రకారం నిమ్న జాతులుగా పరిగణింపబడే మాలలు అనేకులు క్రీస్తు ప్రేమను అనుభవ పూర్వకంగా గుర్తించి క్రైస్తవ్యాన్ని అంగీకరించారు. అలానే అగ్ర వర్ణాలవారు కూడా ప్రభువును తమ స్వరక్షకునిగా బహిరంగంగా అంగీకరించి తొలి తెలుగు క్రైస్తవ నాయకులుగా ప్రఖ్యాతికెక్కారు. జె.ఈ. పేడ్ఫీల్డ్ తెలుగులో బోధనా విధానాన్ని ప్రారంభించి సువార్తికులను కూడా తయారుచేసే పనిని భుజాన వేసుకొని, అనేక ప్రాంతాలను సువార్తికులతో నింపగలిగాడు. ఈ మిషన్ 1876 సంవత్సరానికల్లా బెజవాడ, ఏలూరు, రాఘవాపురం, దుమ్ముగూడెం ప్రాంతాలలో సువార్త కేంద్రాలను స్థాపించగలిగింది. ప్రప్రథమ తెలుగు క్రైస్తవ సమావేశము 1876లో చోటు చేసుకొంది. అగ్రవర్ణాలు, నిమ్నజాతుల మధ్య ప్రేమ సహవాస బాంధవ్యాలు బలపడ్డాయి.

బిషప్ హెన్రి వైట్ హెడ్ మద్రాసులో సి.ఎం.ఎస్. బిషప్ గా వుంటూ, మద్రాస్ నుండి హైద్రాబాద్ వరకు, నంద్యాల, కృష్ణా, ఖమ్మం మెట్ వరకూ సేవా బాధ్యతలు నిర్వహిస్తూ, ఇంత విస్తార ప్రదేశంలో సేవను పర్యవేక్షించడం కష్టమైన పని అని గుర్తించి ఒక భారతీయుని తనకు అసిస్టెంట్ బిషప్‌గా నియమించాలను కొని ఆ పనికి మద్రాసులో వై.ఎం.సి.ఏ. సెక్రటరీగా నున్న వేదనాయకం సామ్యూల్ అజరయ్యను ఎంచుకొన్నాడు. కాని బ్రిటిష్ ప్రభుత్వం ఒక భారతీయుని ఈ అధికారాన్ని నియమించడాన్ని త్రోసిపుచ్చింది. కానీ భారతీయులే తమ స్వంత గడ్డమీద పనిచేయడానికి సమర్థులని గుర్తించిన హెన్రీ వైట్ హెడ్ కృతనిశ్చయంతో ఈ పనికి పూనుకొన్నాడు. బ్రిటిష్ భూభాగంలో కాకుండా నిజాం రాజ్యంలో భాగమైన ఖమ్మం మెట్టులో 1912 డిసెంబర్ 29వ తేదీన వేదనాయకం అజరయ్యా సామ్యూల్ ని కలకత్తాలోని మెట్రోపాలిటన్ బిషప్ ద్వారా అభిషేకించాడు. ఈ విధంగా భారతీయులు సంఘాధికారంలో తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ప్రభువు వైట్ హెడ్ ద్వారా ద్వారాలు తెరిచాడు.

1914లో బిషప్ వైట్ హెడ్ డోర్నకల్ లో కెథిడ్రల్ ఆఫ్ ఎపిఫనీ నిర్మాణానికి పునాది వేయగా, బిషప్ అజరయ్య సామ్యూల్ చే 1938లో పూర్తి చేయబడి, మద్రాస్ తాంబరంలో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన అనేకమంది విదేశీ బిషప్‌ల సమక్షంలో 1939 జనవరి 6వ తేదీన మెట్రోపాలిటన్ బిషప్ చే ప్రతిష్ఠింపబడినది.

చర్చ్ యూనియన్ ప్రయత్నాలతో వీరు సహకరించి చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియాలో చేరారు. కృష్ణా గోదావరి డయాసిస్ ప్రారంభమైనపుడు రెవ. ముత్యాలు సి.ఎస్.ఐ మొదటి బిషప్‌గా పనిచేసారు. తరువాత రైట్ రెవ. ఎన్.డి.ఆనందరావ్ సామ్యూల్ ఎక్కువకాలం బిషప్ గానూ, మోడరేటర్ గాను సేవలందించారు. ప్రస్తుత బిషప్ రైట్ రెవ. డా. గోవాడ దైవాశీర్వాదం.

**అమెరికన్ లూథరన్ మిషన్ (ఆంధ్ర) ఎవాంజెలికల్ లూథరన్ చర్చ్ 1842 :** సి.ఎఫ్ హైయర్ 1841లో భారతదేశం వచ్చి నెల్లూరులోని అమెరికా బాప్టిస్టులతో కలసి కొంత కాలం పనిచేసిన తరువాత 1842 జూలైలో గుంటూరు చేరుకొని అమెరికన్ లూథరన్ మిషన్ పనిని ప్రారంభించాడు. అనేకానేక ప్రయాణాల్లో సువార్త ప్రకటిస్తూ ప్రత్తిపాడు, నల్లపాడు, కొత్తపేటలలో కొంత ఫలితాన్ని చూసి, 1843లో గుంటూరులో కొంత స్థలాన్ని కొని, ఒక బంగళా నిర్మించాడు. కొద్దికాలానికే మరో ప్రక్క అమెరికన్ లూథరన్ మిషనరీయైన లూయిస్ వాలెట్ రాజమండ్రిలో తన మిషన్ సేవనారంభించాడు. అందరు మిషనరీలలానే అమెరికన్ లూథర్లను కూడా సువార్త పనితో విద్యా సేవను మిళితపరచారు. 1844లో హెయ్యర్ ఒక పాఠశాలను ప్రారంభించాడు. 1855లో రెవ. ఉల్ఫ్ గుంటూరులో ఒక కళాశాలను స్థాపించాడు. 1881లో మిస్ కేట్ బాగ్స్ జనానా పరిచర్యను గుంటూరు ప్రాంతంలో ప్రారంభించారు. 1883లో డా. అన్నా సారా కుగ్లర్ గుంటూరులో వైద్య సేవను ప్రారంభించి సమాజానికి ఎనలేని సేవను చేసి కుగ్లర్ ఆసుపత్రిని ప్రారంభించారు.

47 సంవత్సరాల అవిరళ ప్రజారోగ్య కృషిని జరిపిన డా॥ కుగ్లర్ 1930లో ప్రభువు పిలుపు నందుకొన్నారు. ఆమె అనన్యమైన సేవానిరతికి గుర్తింపుగా బ్రిటిష్ ఇండియా వైస్ రోయ్ నుండి కైజర్-ఇ-హింద్ మెడల్ను ఆమె పొందగలిగారు. రెవ. జాన్ ఆబర్లీ గుంటూరులో ఒక బైబిల్ తర్ఫీదు పాఠశాలను నెలకొల్పి పాస్టర్ ట్రైనింగ్ ప్రారంభించారు. 1920లో ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల డా. జె.రాయ్ స్ట్రాక్ చే స్థాపించబడింది. క్రమేపి లూథరన్ మిషన్ పరిచర్య పార్వతీపురం నుండి చీరాల వరకు వ్యాపించింది. వైద్య శాలలు, విద్యాలయాలు, టీచర్ ట్రైనింగ్ కళాశాలలు ప్రారంభించి ఈ దేశానికి నెనరైన సేవ చేసింది. ఏ.ఇ.ఎల్.సి ప్రస్తుత అధ్యక్షులు రెవ. పరదేశి బాబు.

**సొసైటీ ఫర్ ద ప్రొపగేషన్ ఆఫ్ ద గాస్పల్ 1849 :** ఇంగ్లండ్ దేశంలో చర్చ్ కు చెందిన కొంతమంది 1698లో సొసైటీ ఫర్ మోటింగ్ క్రిస్టియన్ నాలెడ్జ్ అను సంస్థను స్థాపించారు. నవయుగానికి చెందిన మిషనరీ సంస్థలలో ఇది ఒక ప్రాచీనమైనదనే చెప్పుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా పరిపాలన కారణాల చేతను, వ్యాపార బాధ్యతల చేతనూ చెదిరియున్న బ్రిటీష్ పౌరులకొరకూ, అదే విధంగా క్రీస్తును ఎరుగని అనేక ప్రపంచ జాతుల రక్షణ కొరకునూ చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్ 1701లో సొసైటీ ఫర్ ప్రమోటింగ్ క్రిష్టియన్ నాలెడ్జ్ సంస్థను సొసైటీ ఫర్ ప్రొపగేషన్ ఆఫ్ ద గాస్పల్ ఇన్ ఫారీన్ పార్ట్స్ అని నామకరణం చేసి సేవను విస్తృత పరిచింది.

లండన్ మిషనరీ సొసైటీతో పనిచేసిన శ్రీ హావెల్ 1842లో చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్‌లో చేరాడు. ఈయనతో పాటు మరో సంఘ ఆరుగురు సభ్యులు కూడా చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్లో కలిశారు. ఇదే సమయంలో చాలామంది లండన్ మిషనరీ సొసైటీకి చెందిన మిషనరీలు చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్లో చేరడం జరిగింది. లండన్ మిషనరీ సొసైటీని విడచి చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్ లో చేరిన ప్రముఖుల్లో డా॥ కాల్వెల్ కూడా ఉన్నారు. తర్వాత డా॥ కాల్వెల్ టిన్నెవెల్లి (తిరునల్వేలి) బిషప్ గా అభిషేకించబడ్డారు. ఈ సేవ కడపలో కేంద్రీకృతమైనప్పటికినీ సుమారు ఏడు సంవత్సరాల వరకు కడపలో స్థానికంగా పాస్టర్ లేదు. మద్రాస్‌లో పూనమల్లి నుండి అప్పుడప్పుడు వచ్చిపోయే చాప్లేన్ రెవ. విట్బర్ట్ మీదే విశ్వాసులు ఆధారపడవలసి వచ్చింది. రెవ. విట్బర్ట్ దేశాన్ని విడచి వెళ్ళిన తరువాత బేసెల్, ఆల్ఫ్రేడ్ వుడ్ అనే ఇద్దరు భారతీయులు ఈ పని కొనసాగించడానికి నియమింపబడ్డారు. ఎస్.పి.జి. సంస్థకూ, బిషప్‌కూ చేయబడిన అనేక విన్నపాల ఫలితంగా 1849లో రెవ. యిర్మియ్యా దేవిస్ ఇంగ్లీష్ ఆరాధనలు జరపడానికి నియమించబడ్డాడు. ఈయన తన స్వంత ఆసక్తితో తెలుగు ఆరాధన భారం కూడా వహించడమే కాకుండా విస్తృతమైన సువార్త పని కడప చుట్టు ప్రక్కల ప్రాంతాలలో జరిపాడు. దేవీస్ సేవా ఫలితంగా 1852లో ముప్పై మంది బాప్తిస్మం పొందారు. రెవ. దేవీస్  చేసిన సిఫారుసులను అంగీకరించి ఎస్.పి.జి. మిషన్ 1854లో మొదటి తెలుగు సంఘకాపరిగా రెవ. క్లే ను నియమించింది. తరువాతి కాలంలో ఎస్.పి.జి. చాలామట్టుకు సి.యస్.ఐ.లో విలీనమైంది. ఆంధ్రరాష్ట్రానికి వెలుపల కూడా (భిలాయ్) ఎస్.పి.జి.చర్చ్ బాప్టిస్ట్ చర్చ్‌గా సేవ కొనసాగిస్తోంది.

**కెనడీయన్ బాప్టిస్ట్ మిషన్ (1874) :** తాళ్ళూరి మారయ్య అనే హరిజనుడు క్రైస్తవుడుగా మారి థామస్ గాబ్రియేల్ గా పేరు మార్చుకొని టెలిగ్రాఫ్ డిపార్ట్‌మెంట్ లో పనిచేస్తూనే ప్రభువు తన హృదయంలో పెట్టిన భారాన్ని బట్టి ది కొల్లేరు మిషన్‌ను స్థాపించి ఆకివీడు ప్రాంతంలో సువార్త పని చేశాడు. తన ఉద్యోగంలో కోకనడ (కాకినాడ)కు బదిలీ కావడం మూలంగా ది కొల్లేరు మిషన్‌ను పరిచర్యను కాకినాడకు విస్తరింపజేశాడు. క్రమేపీ సేవ పెరుగుతోన్న కొలది ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, ఒకానొక సందర్భంలో స్వచ్ఛంద ఉ ద్యోగ విరమణకూడా చేసి సేవను కొనసాగించాడు. ఇక సేవను పోషించే ఆధారం లేక తాను నమ్మిన సిద్ధాంతాలను విడవలేక, అమెరికన్ బాప్టిస్ట్‌లతో కలసి పని ప్రారంభించిన కెనేడియన్లను సంప్రదించాడు. ఒంటెద్దు బండి మీద ముప్పై దినాలు ప్రయాణం చేసి రామయపట్టణం చేరుకున్నాడు. థామస్ గాబ్రియేల్ నేరుగా అమెరికాలో నున్న కనేడిన్ మిషన్‌ను సంప్రదించి,కేనేడీయన్లకు భారతదేశంలో స్వంతగా సేవ ఉండాలనే ఆలోచనను రేకెత్తింప జేశాడు. ఆయన కృషి ఫలితంగా ఉమ్మడిగానున్న (అమెరికా - కెనడా) ఫారీన్ మిషన్ బోర్డ్ ప్రెసిడెంట్ అయిన రెవ. ఫైఫ్ హృదయంలో కెనడా వారికి స్వంత సేవ ఉండాలనే ఉద్దేశ్యాన్ని బలపర్చడంలో కృతకృత్యుడయ్యాడు.

థామస్ గాబ్రియేల్ ప్రార్థనలకు ఫలితంగా ఫైఫ్ స్పందించి రామాయపట్టణంలో నున్న రెవ. జాన్ మెక్లారిన్‌ను కాకినాడ వెళ్ళి సేవను ప్రారంభించమని కేబుల్ గ్రాం పంపాడు. ఆ కేబుల్ గ్రాం మీద టైం. 4.00 మధ్యాహ్నం 28 అక్టోబర్ 1873 అని రికార్డు చేయబడింది. అయితే ఆ కేబుల్ గ్రాం మెక్లారిన్ దంపతులను చేరేసరికి సమయం 6.00 సాయంత్రం నవంబర్ గా నోట్ చేయబడింది. 1847లో తన సేవా బాధ్యతలను కేనడియన్ మిషనరీలకు అప్పగించిన థామస్ గాబ్రియేల్ ఒక సంవత్సరం తిరగకముందే నమ్మకమైన సేవకునిగా తన పరుగు తుదముట్టించాడు. ఒక తెలుగు విశ్వాసి, భారతావనిలో బడుగువర్గాలకు సమాజంలో ఎట్టి విధమైన స్థానమూ లేని సమయంలో ఇంతటి పరిశ్రమ చేయడం ఎంతో హర్షించ తగినది కదా!

ఈ విధంగా కాకినాద చేరుకొన్న కెనడీయన్ మిషనరీల కుటుంబం కాకినాడ కేంద్రంగా సేవ ప్రారంభించి ఉత్తరంగా ఇచ్ఛాపురం నుండి దక్షిణంగా ఆకివీడు వరకు వ్యాపించారు. అనేక పాఠశాలలు, ఆసుపత్రులు, నర్సింగ్ స్కూల్స్, టీచర్ ట్రైనింగ్ స్కూల్స్ స్థాపించి, ఉత్తర సర్కారు జిల్లాల్లో ప్రతి గ్రామంలోనూ సంఘాలు స్థాపించిన యీ సంస్థ, సి.బి.సి.ఎన్.సి.గా (కన్వెన్షన్ ఆఫ్ ద బాప్టిస్ట్ చర్చ్ ఆఫ్ నార్దరన్ సర్కార్స్) గా మార్పు చెంది, భారతీయుల నాయకత్వంలోనికి వచ్చింది. ప్రస్తుత అధ్యక్షులు శ్రీ సాల్మన్ రాజు బత్తిన.

**వెస్లీయన్ మెథడిస్ట మిషన్ (1897) :** 1877లో సికింద్రాబాద్‌లోని త్రిమల్ఘెరిలోనున్న బ్రిటీష్ సైనికులనుండి మెథడిస్ట్ చర్చ్ కావాలనే అనేక విజ్ఞప్తులు మద్రాసులోని డిస్ట్రిక్ట్ సినడ్ కు చేరుకొన్నాయి. ఈ విజ్ఞప్తులలో దేవుని హస్తాన్ని గ్రహించిన బర్జెస్ అప్పటికే హైదరాబాద్ పరిసర పల్లెలలో సువార్త ప్రకటన కొరకు అత్మ తీవ్రతతో ప్రార్థిస్తున్నాడు.

మద్రాస్ డిస్ట్రిక్ట్ సినడ్ వెంటనే బర్జెస్‌ను, హెన్రి లిటిల్‌ను హైదరాబాదు పంపింది. క్రొత్తగా నిజాం ప్రభుత్వం నిర్మాణం చేసిన రైల్వే సౌకర్యంతో ఇరువురు దైవసేవకులు హైదరాబాద్ చేరుకొని బ్రిటిష్ రెసిడెంట్‌ను, నవాబును కలుసుకొన్నారు.

ఇరువురి వద్దనుండి కోరుకొన్న స్పందన రావడంతో బర్జెస్, లిటిల్‌లు శుభవార్తతో మద్రాస్ తిరిగి వెళ్ళిపోయారు. 1879లో విలియం బర్జెస్ తన కుటుంబంతో హైదరాబాద్ లోని బ్రిటిష్ సైనికులకు చాప్లిన్ గా బాధ్యతలను తీసుకోవడం ద్వారా వెస్లీయన్ మెథడిస్ట్ సేవ తెలుగు భూమి మీద అరంగేట్రం చేసింది.

1882లో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సువార్త సేవకు అవకాశాలను ఎతుక్కొంటూ బర్జెస్ తో బాటు రెవ. బెంజమిన్ వెస్లీ సిద్ధిపేట్, కరీంనగర్, మెదక్‌లను దర్శించారు. సువార్త పనికి ఆశించిన అవకాశాలు పుష్కలంగా కనబడటం వలన వెనువెంటనే భారతీయుడైన బెంజమిన్ వెస్లీని సిద్ధిపేట్‌లోను, ప్రేట్‌ను కరీంనగర్‌లోను, 1886లో రెవ. రంట్ సోపర్‌ను మెదక్ లోను మిషన్ కొరకు నియమించడం జరిగింది. 1896లో రెవ. సోపర్ ఇంగ్లండ్ వెళ్ళిపోవడం వలన ఆ స్థానంలో రెవ. సి.దబ్ల్యు. పోస్నెట్ నియమితుడయ్యాడు. 20 సంవత్సరాల అమోఘమైన పరిచర్య తరువాత రెవ. పోస్నెట్ హైదరాబాద్ మెథడిస్ట్ డిస్ట్రిక్ట్ చైర్మన్‌గా నియమించబడి మరో 24 సంవత్సరాలు  ప్రభువు మెచ్చే విధంగా సేవచేశాడు. రెవ. పోస్నెట్ కృషి ఫలితంగానే దేశ ప్రఖ్యాతమైన మెదక్ కెథిడ్రల్ నిర్మాణం 1914లో ప్రారంభింపబడి 1924 వరకు కొనసాగింది. 1947లో మెథడిస్ట్ మిషన్ సి.ఎస్.ఐ.లో విలీనమైన తర్వాత అక్టోబర్ మూడవ తేదీన రెవ. ఫ్రేంక్ విటేకర్ మెదక్ డయాసిస్ మొదటి బిషప్ గా సేవాబాధ్యతలను చేపట్టాడు. ప్రస్తుత మెదక్ బిషప్ ఇన్‌చార్జ్ రైట్ రెవ.డా. గోవాద దైవాశీర్వాదం.

**ది. సేల్వేషన్ ఆర్మీ (రక్షణ సైన్యం) 1895 :** 1878 విలియం బూత్ ప్రారంభించిన రక్షణ సైన్యం పరిచర్య ఇంగ్లండ్ లో గొప్ప ఆత్మీయ సంచలనం సృష్టించింది. మెల్లగా భారత దేశంలో కూడా ఈ పరిచర్య 1883లో ట్రావెన్‌కూర్ ప్రాంతాన్ని దర్శించింది. ప్రారంభంలో కాకినాడ హెడ్ క్వార్టర్స్‌గా సేవను మొదలు పెట్టినప్పటికినీ క్రమేణా రక్షణ సైన్యం గుడివాడ, నూజివీడు ప్రాంతాలకు తరలిపోయింది. గుడివాడలో అడ్జటంట్ గుణశీలన్, నూజివీడులో ఎన్ సైన్ రత్న స్వామి, తెనాలిలో కెప్టెన్ జోసఫ్‌లు నియమితులయ్యారు. యూరోపియన్ అయిన స్టాఫ్ కెప్టెన్ అనంతం (స్టీవెన్స్) తెలుగు ప్రాంతానికి స్టాఫ్ కెప్టెన్‌గానున్న అబ్దుల్ అజీజ్ అనే ఒక ముస్లీం కాన్వర్ట్‌కు ఎయిడ్-ద-కేంప్ గా పనిచేశారు. ప్రారంభంలో ఈ అబ్దుల్ అజీజ్ తెలుగు నేల మీద రక్షణ సైన్యం విస్తరణావకాశాలను తెలుసుకోవడానికి పరిశీలకుడుగా పంపబడ్డాడు. కేవలం నాలుగు సంవత్సరాలలోనే రక్షణ సైన్యం 29 కోర్స్, 70 ఆఫీసర్స్, 6 డే స్కూల్స్, సుమారు 2000 మంది సైనికులుగా వర్ధిల్లింది.

**ది. అమెరికన్ మెన్నొనైట్ బ్రదరన్ మిషన్ (1898) :** మెన్నొనైట్ మిషనరీస్ అయిన అబ్రహాం ఫ్రీజెన్, మిరియం ఫ్రీజెన్, 1890లోనే నల్గొండ ప్రాంతానికి వచ్చినప్పటికి అమెరికన్ బాప్టిస్టులతో కలిసి పనిచేయడానికి వచ్చినందున 1898 వరకు అమెరికా మెన్నొనైట్‌ల మిషన్ చరిత్ర దక్షిణ భారతదేశంలో ప్రారంభం కాలేదు. 1898లో విన్క్లర్, మానిటోబ, కెనడాలో జరిగిన మెన్నొనైట్ బ్రదరన్ చర్చ్‌స్ ఆఫ్ నార్తన్ అమెరికా కాన్ఫరెన్స్‌లో మాత్రమే భారతదేశంలో వారి పరిచర్య ప్రారంభించాలనే ప్రతిపాదన జరిగి, క్రియాశీలత దాల్చింది. రెవ. అండ్ మిసెస్ ఎన్.ఎన్. హీబర్ట్ అమెరికన్ మెన్నొనైట్‌ల మొదటి మిషనరీలుగా పంపబడ్డారు. అలానే మిస్ ఎలిజబెత్ న్యూఫీల్డ్ కూడా ఉపాధ్యాయినిగా పంపడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. 1899 అక్టోబర్ 27న ఈ ముగ్గురు మిషనరీలు అబ్రహాం ఫ్రీజెన్ దంపతులతో కలసి భారతదేశం వచ్చి నల్గొండలో నివాసం ఏర్పరచుకొన్నారు. అప్పటికే బోర్డ్ ఆఫ్ ద క్రిష్టియన్ మిషనరీ అలయన్స్ తరుపున అహ్మదాబాద్‌లో మిషనరీగా పనిచేస్తోన్న మిస్ సూదర్మన్ కూడా వచ్చి నల్గొండ మెన్నొనైట్ మిషనరీలతో 1899 నవంబర్ 25న చేరింది.

సికింద్రాబాద్‌కు మూడు మైళ్ళ దూరంలో నున్న హ్యూగస్టౌన్‌లో ప్రభుత్వ ఆమోదంతో మిషన్ కేంద్రాన్ని అక్టోబర్ 10, 1900లో ప్రారంభించి త్వరిత కాలంలోనే హైదరాబాద్ కు వంద మైళ్ళు పడమర గానూ వీరిసేవను విస్తృతపరచగలిగారు. అబ్రహాం ఫ్రీజన్ ఇరువురు స్థానిక క్రైస్తవులను వీరికి సహకారులుగా అప్పగించారు. ఈ విధంగా ప్రారంభమైన అమెరికన్ మెన్నొనైట్‌ల పరిచర్య ఈ నాటికి పాఠశాలలు, వైద్య కేంద్రాలు, ఒక వేదాంత కళాశాలతో ఉన్నతమైన పరిచర్య కొనసాగిస్తోంది. ప్రస్తుత అధ్యక్షులు రెవ. ఆర్నాల్డ్.

**ది ఇండియా మిషన్ (1930) :** సిలోన్ ఎండ్ ఇండియా జనరల్ మిషన్ స్థాపకుడైన శ్రీ డేవిడ్ సన్ 1930లో ది. ఇండియా మిషన్ ను స్థాపించి భోన్‌గిరి కేంద్రంగా నల్గొండ, రామన్నపేట, కరీంనగర్, అదిలాబాద్, గోదావరి ఖని, మంచిర్యాల్, సికింద్రాబాద్ లలో సేవ కొనసాగించారు. సికింద్రాబాద్ లోని ట్రిమల్ ఘెర్రి ది ఇండియా మిషన్ కేంద్రంగా సేవ జరిగింది.

**ది. ఇండియా పెంటకొస్టల్ మిషన్ (1932) :** 1932లో పాస్టర్ పి.ఎమ్. సామ్యూల్ కేరళ రాష్ట్రం నుండి ఆంధ్రా ప్రాంతానికి వచ్చి విజయవాడ కేంద్రంగా ఫుల్ గాస్పల్ మినిస్ట్రి ప్రారంభించారు. తెలుగునాట పెంతుకోస్తు విశ్వాసాన్ని పరిచయం చేసింది ఈయనే.

1940 – 1960 ప్రాంతాల్లో పెంతెకోస్తు మూవ్‌మెంట్ మహా అగ్నిజ్వాలలను రగిలించింది. తత్ఫలితంగా అపోస్తలులు పి.ఎల్. పరంజ్యోతి కృషితో కోస్తా ప్రాంతంలోనూ, ప్రాముఖ్యంగా కోనసీమలోనూ పెంతెకోస్తు ప్రభంజనం గ్రామగ్రామాలను ప్రభువు పాదల చెంతకు నడిపించింది. పి.ఎమ్. సామ్యూల్ కు అప్తులుగా ఈ సేవను నలుమూలలకు వ్యాపింపజేసిన వారు పాస్టర్ పి.ఎల్. పరంజ్యోతితో పాటు కేరళ రాష్ట్రవాసులైన పి.పి. చాకో, పి.ఎమ్. ఫిలిప్, పి.ఎమ్. థామస్, టి.కె. థామస్‌లు వున్నారు.

దరిమిలా సిలోన్ పెంతెకోస్తు సంఘం, చర్చ్ ఆఫ్ గాడ్ ఆఫ్ ప్రోఫసీ మొదలైన పెంతెకోస్తు సంఘాలు ఆంధ్రావనిలో తమ సేవను విస్తృతంగా వ్యాపింపజేసాయి.

**ది. బైబిల్ మిషన్ (1938) :** రాజమండ్రి సమీపంలో జేగురుపాడు గ్రామ వాస్తవ్యుడు, లూథరన్ సేవకుడు, ఫాదర్ ముంగమూరి దేవదాసు అయ్యగారు ప్రభువునుండి ప్రత్యేక ప్రబోధము పొంది 1938 మే 5వ తేదీన ది బైబిల్ మిషన్ స్థాపించారు. డిసెంబర్ 1938లో దీన్ని సొసైటిగా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ చేయించారు. ప్రారంభంలో బైబిల్ మిషన్ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు పరిమితమైనప్పటికిని, ప్రాముఖ్యంగా వలసదారుల ప్రభావంతో ఆంధ్రరాష్ట్రమంతట, వేరు రాష్ట్రాల్లోను కూడా విస్తరించింది. తరువాత దీని హెడ్ క్వార్టర్స్ ప్రత్తిపాడుకు, ఆ పిమ్మట ఏలూరుకు, 1959లో గుంటూరుకు మార్చబడింది. రావ్ సాహెబ్ జెర్రిపోతుల రాజారావు జమిందారు ఇచ్చిన స్థలంలో గుంటూరు దగ్గరలో పెదకాకానిలో 1949లో ఎనిమిది ఎకరాల స్థలంలో మొదట స్వస్థశాల ఏర్పాటు చేయబడింది. వీరి సంఘంలో ప్రత్యేకత ఏమంటే పరిశుద్ధ స్థలాన్ని బలిపీఠం అంటారు. ఈ బలిపీఠానికి ఇరుప్రక్కల రెండు కుర్చీలు ఉంటాయి. రూపాంతర కొండమీదకు ప్రభువు దగ్గరకు ఇద్దరు పరిశుద్ధులు ఎలా వచ్చారో, అలానే ప్రతి ఆరాధనలోను పరిశుద్ధుల సహవాసం వుంటుదని, వారు కూర్చోవడానికి ఈ కుర్చీలను ఏర్పాటు చేసి వుంచుతారు. దేవదాసు అయ్యగారు 84 యేట, 1960లో ప్రభువు సన్నిధికి చేరుకొన్నారు.

**ది చర్చ్ ఆఫ్ గాడ్ ఆఫ్ ప్రోఫసీ (ప్రవచన దేవుని సంఘం) (1958) :** ది చర్చ్ ఆఫ్ గాడ్ ఆఫ్ ప్రోఫసీ 1903 అమెరికా దేశంలో టెన్నెస్సీ రాష్ట్రంలో క్లీవ్ లేండ్ లో గొప్ప దైవజనుడు బిషప్ టాంలిన్‌సన్ చే స్థాపింపబడింది. 1958లో బిషప్ కె. విజయరత్నం కృషి వలన ఆంధ్ర ప్రాంతంలో వేళ్ళూని, రాజమండ్రి కేంద్రంగా పనిచేయడం ప్రారంభించింది. వారి పెద్ద అల్లుడు జోసెఫ్ దేవరపల్లి బిషప్ గా అభిషేకించబడ్డాడు. ఈయన 1999 ఫిబ్రవరి 21న ప్రభువు సన్నిధి చేరుకొనే వరకు బిషప్ గాను భారత దేశానికి ఓవర్సీర్ గాను సంస్థను నడిపించారు. అప్పటికి సుమారు 500 సంఘాలతో చర్చ్ ఆఫ్ గాడ్ ఆఫ్ ప్రోఫసీ వర్ధిల్లింది. వారి మరణం తర్వాత 2005 వరకు వారి సతీమణి శ్రీమతి వినుతి జోసెఫ్ దీని బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత ఈ సంస్థ కొన్ని సమస్యలలో పడింది. శ్రీమతి వినుతి జోసెఫ్ 2009 అక్టోబర్ 7న ప్రభువు వద్దకు వెళ్ళిపోయారు.

ప్రస్తుతం భారతదేశ ప్రవచన సంఘము అధికారం మారింది. రాజమండ్రి యే కేంద్రంగా ఉన్నప్పటికీ ప్రస్తుత అధ్యక్షులు పాస్టర్ వై. బెనర్జీ. వీరు పశ్చిమ గోదావరి చినమల్లాం గ్రామంలో నివసిస్తున్నారు. దీని పేరు కూడా మార్పు వచ్చింది. సొసైటీ ఆఫ్ చర్చ్ ఆఫ్ గాడ్ ఆఫ్ ప్రోఫసీ అని పిలువబడుతోంది. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ, కృష్ణా విశాఖ జిల్లాల్లోనూ సుమారు 300 సంఘాలు, 175 మంది సేవకులతో సేవ కొనసాగుతూ ఉంది.

**మన్నా పెంటికోస్టల్ చర్చ్ 1960 :** డా. ఎర్నెస్ట్ పి. కొమానపల్లి 1966వ సంవత్సరంలో ఉద్యోగం నిమిత్తం అమెరికా సంయుక్త రాష్ట్రాలు వెళ్ళినప్పుడు తన సంపాదనతో పేద దైవ సేవకులను పోషించాలనే ఆశ కలిగి, ప్రార్థించి, ఇద్దరు సేవకులతో ఆరంభించిన సేవ 1969కి 20 మంది గాను,1971కి 50తోనూ ఆశీర్వదించబడింది. కొందరు దేవుని ప్రేమించేవారి ఆర్థిక సహకారంతో వారి పోషణలోనున్న పాస్టర్ల సంఖ్య గణనీయంగా పెరిగి 250 చేరుకొంది.

అమలాపురం కేంద్రంగా ప్రారంభించిన ఈ సేవ క్రమేణ సుమారుగా ఆంధ్ర రాష్ట్రమంతా, వ్యాపించి దేవుని సంతోషపరుస్తుంది. మన్నా రేడియో పరిచర్య ద్వారా కూడా అద్భుతమైన సువార్త ప్రకటన చేశారు.

**ది. బ్రదరన్ మిషన్ 1970 :** రాజమండ్రి కేంద్రంగా స్థాపించబడిన సువార్త ప్రచార మిషనరీ సంస్థలలో ది బ్రదరన్ మిషన్ ఒకటి. 1970లో సొసైటీస్ ఏక్ట్ క్రింద రిజిస్టర్ అయ్యింది. అటానమస్ నాయకత్వంలో సాగే సువార్త ప్రచార సాధనంగా ఏర్పడిన యీ సంస్థకు వ్యవస్థాపక అధ్యక్షునిగా రెవ. డా॥ కె. ప్రశాంత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

1970 జనవరి 4వ తేదీన ది బ్రదరన్ మిషన్ మొదటి ఆదివార ఆరాధన రెవ. కె. ప్రశాంత్ కుమార్ గారి గృహంలో కొద్ది మంది బంధువులు, స్నేహితుల మధ్య నిరాడంబరంగా జరిగింది.

ప్రస్తుత కాలంలో రైట్ రెవ. డాక్టర్ ప్రశాంత్ కుమార్ ప్రెసిడెంట్ అండ్ నేషనల్ డైరెక్టర్ గానూ, వారి కుమారుడు రెవ. డాక్టర్

సుధీర్ కుమార్ డైరెక్టర్ గానూ సేవను నడిపిస్తున్నారు. ది. బ్రదరన్ మిషన్ సేవ శ్రీకాకుళం మొదలుకొని అవనిగడ్డ వరకూ విస్తరించి, 220 సంఘాలు, అదే సంఖ్యలో పాస్టర్లూ పదివేల మంది సభ్యులతో అభివృద్ధి పథంలో కొనసాగుతుంది. వీరి సేవలో ప్రత్యేకతలుగా ప్రారంభం నుండి టాప్తీతో అఫ్పిలియేట్ అయిన బ్రదరన్ బైబిల్ ఇన్స్టిట్యూట్, గోకవరం నుండి పాతకోట వరకు ఉన్న సంఘాలతో మన్య ప్రాంత పరిచర్య, నలభై సంవత్సరాల నుండి పేదలకు పెన్నిధిగా నున్న హాస్పిటల్ పరిచర్య, అర్ఫనేజస్ ప్రాముఖ్యమైనవిగా చెప్పుకోవచ్చు.

**స్వదేశీ సువార్త ప్రచార సేవా సంస్థలు :**

**లేమెన్స్ ఎవాంజెలికల్ ఫెలోషిప్ 1935 :** లేమెన్స్ ఎవాంజెలికల్ ఫెలోషిప్ వ్యవస్థాపకులైన దానియేలుగారి తండ్రి వీరాస్వామి విగ్రహారాధన నుండి మిషనరీల బోధతో ప్రభువును అంగీకరించి, జి.డి.ఎం. సంస్థలో సభ్యునిగా ఈ సంఘానికి గొప్ప సేవజేసిన విశ్వాసి. క్రీస్తు కొరకు ఆస్తిలో పాలు విడిచిన భక్తుడు. దానియేలు బాలునిగా నున్నప్పుడు కలిగిన ఒక మరణాపాయకరమైన రోగము నుండి కేవలము తండ్రి వీరాస్వామి ప్రార్థనల వలన స్వస్థత చెందాడు. మచిలీపట్నం నోబుల్ కళాశాలలో విద్యానంతరం కాకినాడలో కెనేడియన్ బాప్టిస్ట్ మిషన్ వారి మెక్లారిన్ హైస్కూల్‌లో టీచర్‌గా పనిచేయడానికి వచ్చి దానియేలు సువార్త పనిలో ఎక్కువ శ్రద్ధ కలిగినవానిగా గుర్తింపు పొందాడు. 16వ యేట యేసుక్రీస్తును నీటి బాప్తిస్మం ద్వారా అంగీకరించినప్పటికినీ మారుమనస్సు పొందింది మాత్రం ఆ తరువాతనే.

సాధు సుందర్ సింగ్ కాకినాడకు వచ్చినప్పుడు మీటింగులకు సంబంధించిన కరపత్రాలను సైకిల్ మీద తిరిగి కాకినాడ పట్టణమంతా పంచిపెట్టిన సేవా నిరతి గలిగినవాడు. సుందర్ సింగ్ ప్రార్థనా జీవితం దానియేలు మీద బలమైన ముద్ర వేసింది. దానియేలు సుందర్ సింగ్ తో కలిసి టిబెట్టు వెళ్ళుటకొరకు ప్రాణత్యాగానికైనా సిద్ధమేనని చెప్పినప్పుడు, ప్రాణ త్యాగానికన్న ప్రాణం కలిగివుండి దేవుని సేవ చేయడం మంచి ఆలోచనయని సుందర్ సింగ్ నచ్చ జెప్పాడు.

మెక్లారిన్ హైస్కూల్‌లో అసిస్టెంట్ హెడ్ మాస్టర్‌గా పనిచేస్తూ, కొద్ది కాలంలో ఆ దినాల్లో ఎంతో ప్రఖ్యాతి కలిగిన మెక్లారిన్ హైస్కూల్ హెడ్ మాస్టర్ పదవి కన్నా దేవుని సేవయే మిన్న అని 1953లో రాజీనామా పత్రాన్ని సమర్పించి సంపూర్ణ సేవకు తన జీవితాన్ని సమర్పణ చేసుకొన్న గొప్ప భక్తుడు. మద్రాస్‌కు మకాం మార్చి అనేక ఆర్థిక సమస్యలలో లేమెన్స్ ఎవాంజెలికల్ ఫెలోషిప్ సేవను ప్రారంభించాడు. 1825లో ఇంగ్లండ్‌లోని ప్లిమత్ బ్రదరన్‌కు చెందిన ఏంటోని నోరిస్ గ్రోవ్స్ ప్రకటించునట్లు, "దైవసేవకుడు కేవలం విశ్వాసం మీదనే ఆధారపడాలని" నమ్మిన గొప్ప విశ్వాసి.

దానియేలు తన కుమారుడైన జాషువా రక్షణ కొరకు ప్రార్థించుచుండెడివాడు. తన ప్రార్థన ఫలితముగా కుమారుడు రక్షింపబడి యౌవనస్థుల మధ్య సేవలో తండ్రికి సహకారి అయ్యాడు. 1963 డిసెంబర్ 18వ తేదీన తండ్రి పరలోక పిలుపునందుకొన్నప్పుడు తండ్రి సేవా బాధ్యత 'జో' చేపట్టి భారతదేశములో మాత్రమే కాక అనేక విదేశములలో కూడా లేమెన్స్ ఎవాంజెలికల్ ఫెలోషిప్ సేవను వ్యాపింపజేసి ఘనమైన పరిచర్యలో వృద్ధాప్యపు అలుపు యెరుగక పనిచేస్తూ దేవుని మహిమ పరచుచున్నారు.

**బ్రదర్ భక్తసింగ్ 1950 :** బ్రదర్ భక్త్ సింగ్ పంజాబ్ లో మతనిష్ఠ కలిగిన ఒక కుటుంబములో జన్మించిన ధనవంతుడైన సిక్కు మతస్థుడు. మిషనరీ పాఠశాలలో ఏడు సంవత్సరాలు చదువుకొన్న అనుభవమున్నను క్రైస్తవ్యాన్ని హృదయపూర్వకముగా ద్వేషించినవాడు. ఇంటర్మీడియేట్ పరీక్ష పాసైనప్పుడు బహూకరించబడిన బైబిల్‌ను చించివేసి అందంగా వున్న దాని అట్టను మాత్రం దాచుకొన్నాడు. బాల్యము నుండి అనేక పర్యాయాలు ఒక కలను కంటూవుండేవాడు. ఆ కలలో తానే ఒక ఎత్తైన కొండ పైకి కఠోరమైన శ్రమతో ఎక్కిన తర్వాత ఎవరో ఆకస్మాత్తుగా క్రిందకు త్రోసివేసినట్లు, పడిపోతూనప్పుడు ప్రక్కబెముకలలో సూదిరాళ్ళు గ్రుచ్చుకొని చాలా బాధ పెట్టినట్లు, చివరకు మెత్తటి పట్టు పరుపుల పైకి పడినట్టూ వుండేది. ఆ పరుపులపై పడినప్పుడు మాత్రం హాయి అనిపించేది. అదే కల పదే పదే వచ్చినప్పటికిని దాని భావమాయనకు తెలియరాలేదు.

ఇంగ్లండ్ వెళ్ళి ఉన్నత విద్యనభ్యసించాలనే కోర్కె దృఢంగానున్నప్పటికీ తండ్రి ఏ మాత్రము ఇష్టపడక తనకు వ్యాపారములో సహాయపడాలని సలహానిస్తూ వుండేవాడు. డిగ్రీ పూర్తి చేసినా తండ్రి ఆలోచనలో మాత్రం మార్పు రాలేదు. తల్లి మాత్రం తండ్రిని ఒప్పించడానికి యిష్టపడినప్పటికిని సిక్కు మతాన్ని విడిచిపెడతామోననే భయం ఆమెను పీడిస్తూ వుండేది. అయినా సిక్కుమతం మీద వీరాభిమానియైన భక్త్ సింగ్ తల్లిని ఒప్పించగలిగాడు.

1926లో ఇంగ్లండ్‌లో ఒక ఇంజనియరింగ్ కాలేజ్‌లో చదువు ప్రారంభించాడు. ఆ దినాల్లో తనకు తెలియకుండానే తన మత గడ్డంపై ప్రేమ తగ్గిపోయి, అదొక ఇబ్బంది కరమైన భారంలా వుండేది. మొత్తానికి గడ్డం క్షవరమైపోయింది. ధూమ పానం, త్రాగుడు కొంత అలవాటైంది.

భక్తసింగ్ స్నేహితులతో కలసి కెనడా యాత్రకు సిద్ధమయ్యాడు. ఓడలో ప్రయాణం చాలా హుషారుగా జరిగింది. ఓడలో సౌకర్యాలు, సౌఖ్యాలూ బాగా ఎంజాయ్ చేయగలుగుతోన్నాడు. యింతలో ఆదివారం వచ్చింది. ఓడలో ఉదయం ఆరాధన. యిష్టం లేకపోయిన మిత్రులతో కలసి వెళ్ళాడు. ప్రసంగ సమయంలో హాయిగా నిద్రపోయినా అందరూ లేచినపుడు లేస్తూ, కూచొన్నపుడు కూచొంటూ వున్నాడు. ఇంతలో ప్రార్థనా సమయం వచ్చి అయిష్టంగానే మోకరించాడు. ఆ మోకరింపే భక్తసింగ్ కొరకు దేవుడు నిర్ణయ సమయమని ఆ యౌవనునికి తెలియదు. శరీరమంతా వణకు పుట్టింది. ఏదో శక్తి తనను ఆకాశంలోకి ఎత్తినట్లు గాలిలో తేలిపోతున్నట్లు అనుభవం. అనాలోచితంగానే "యేసు ప్రభువా, నీ నామం సుత్తింపబడును గాక" అని తన పెదవులు స్పష్టంగా పలుకుతున్నాయి. కెనడాలో ఉన్న మూడు నెలలూ హృదయం ఈ అనుభవాన్నే కోరుకొంటుంది.

ఇంగ్లండ్ వచ్చాక ఆదివారం దైవ సన్నిధిని గడిపేవాడు.మరలా 1929లో వ్యవసాయ ఇంజనియరింగ్ చదువుట కొరకు కెనడా వెళ్ళవలసి వచ్చింది. విన్ని పెగ్‌లో ఒక స్నేహితుని బైబిల్ ఇమ్మని అడిగాడు. ఆ స్నేహితుడు ఆశ్చర్యపోయి భక్తసింగ్ సాక్ష్యాన్ని విని తన జేబులో వున్న బైబిలను భక్తసింగ్‌కు యిచ్చాడు. జీవితాంతం ఆ పోకెట్ బైబిల్ ఆయన దాచుకొన్నాడు. ఆ పోకెట్ బైబిల్ లో యోహాను సువార్త మూడవ అధ్యాయం మూడవ వచనం చదువుతోన్నపుడు "నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను" అన్న యేసు మాటలు తననే సూటిగా ప్రశ్నిస్తోన్నట్లు అనిపించింది. పశ్చాత్తాపంతో కుమిలిపోయి ప్రభువు పాదల మీద పడ్డాడు.

క్రొత్త నిబంధనను బహుకరించిన స్నేహితుడే 1932 క్రిస్మస్‌కు భక్తసింగ్‌కు పూర్తి బైబిల్‌ను బహూకరించాడు. ఆ బైబిల్‌ను భక్తసింగ్ దినానికి పద్నాలుగు గంటలు చదివేవాడు. 1932లో వేంకూవర్ నగరంలో భక్తసింగ్  బాప్తిస్మం ద్వారా యేసుక్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించాడు.

మతం పుచ్చుకొన్న సంగతి భక్తసింగ్ తన తల్లిదండ్రులకు తెలిపాడు. ఇది వారిని విపరీతమైన ఆగ్రహానికి, ఆవేదనకు గురిచేసింది. 1933 ఏప్రిల్ 6వ తేదీన భక్తసింగ్ భారత దేశానికి తిరిగివచ్చినప్పుడు తల్లిదండ్రులు బొంబాయి వచ్చి, వారిరువురికి తప్ప మరెవరికీ తమ కుమారుడు క్రైస్తవుడయిన విషయము తెలియదని చెప్పి ఆ సత్యాన్ని రహస్యముగా నుంచమని సలహానిచ్చారు. భక్త్ సింగ్ తండ్రితో "ఊపిరిపీల్చకుండా ఎలా బ్రతుకగలను. యేసు నా ఊపిరి" అని బదులు చెప్పినందుకు తల్లిదండ్రులు ఎంతో ఆగ్రహించి, యింటికి రావడానికి వీలులేదని చెప్పి వెళ్ళిపోయారు. భక్తసింగ్ బొంబాయిలోనే కొంత కాలం వుండి, సువార్త పని చేసుకొంటూ కరాచీకి వెళ్ళిపోయారు.

భక్తసింగ్ జీవితములో జరిగినన్ని ఆశ్చర్యకార్యాలు మరెవరి జీవితములోనూ కూడా జరగవని అనిపిస్తుంది. అనేకానేక ప్రాంతములలో సంచరించి భక్తసింగ్ సువార్త పరిచర్య చేస్తూ మద్రాస్ వచ్చి యెహోవా షమ్మ అనే సహవాసమును నెలకొల్పాడు. తరువాత 1950లో హైద్రాబాద్ వచ్చి గోల్కొండ చౌరస్తా వద్ద ఎలీము అనే సహవాసాన్ని నెలకొల్పాడు. ఎలీము సంఖ్యలో విస్తరిస్తూవుంది. 1964లో దీని పేరు హెబ్రోను గా మార్చారు. హెబ్రోను వార్షిక మహాసభలకు ప్రతీ సంవత్సరం షుమారు 30,000 మంది హాజరౌతు ఉంటారు. క్రమేణ భక్తసింగ్ పరిచర్య భారతదేశమంతా వ్యాపించి, దేశదేశాలలో శాఖోపశాఖలుగా అభివృద్ధి చెందింది. క్రీస్తుకు భారత దేశంలో సుందర్ సింగ్, భక్తసింగ్‌లు ప్రతీ విషయంలోనూ కూడా సజీవ సాక్ష్యాలే. ప్రభువు నమ్మకమైన, యథార్థపరుడైన తన దాసుని సేవను బహుగా హెచ్చించి తన్ను తాను మహిమ పరచుకొన్నాడు. దేవునికి స్తోత్రాలు.

# తెలుగు బైబిల్ చరిత్ర

-రెవ.ప్రియనాథ్ రూఫస్, రాజమండ్రి

"ఇరవై ఆరుగురు సీసపు సైనికుల్ని నాకివ్వండి, ప్రపంచాన్ని జయించేస్తాను" అన్నాడు కార్ల్ మార్క్స్. ఆ ఇరవై ఆరుగురు సైనికులు మరెవరో కారు. ప్రింటింగ్ ప్రెస్‌లోని ఇరవై ఆరు సీసపు అక్షరాలే (ఆంగ్ల భాషాక్షరాలు). అక్షరమే ప్రపంచాన్ని జయించగలిగితే అత్యంత శక్తి గల దేవుని వాక్యము మరింత అద్భుత కార్యాలను సాధించగలదు. "దేవుని వాక్యము సజీవమై, బలముగలదై, రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగును విభజించు నంతమట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను ఆలోచనలను పరిశోధించుచున్నది" గదా!(హెబ్రీ 4:12). ఆ వాక్యము యేసేనని బైబిల్ చెప్పకనే చెబుతోంది (యోహాను 1:1)

**బైబిల్ దేవుని మాట :** అనగా దేవునైన మాట. ఇది మానవులు రాసింది కాదు. మాట దేవునిది. భాష దేవునిది, భావం దేవునిది, దస్తూరీ మాత్రమే మానవునిది. అంతకుమించి మానవ ప్రమేయానికి తావులేని మహాగ్రంథం; గ్రంథాలన్నిటిలోను మకుటాయమానమైనది బైబిల్ గ్రంథం. "ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" (2పేతురు1:21)

'బైబిల్ చదవటానికి కేవలం మతగురువులు మాత్రమే అర్హులు' అనే పోప్ శాసనం అనేక వందల సంవత్సరాలుగా సామాన్య పౌరులు దైవ గ్రంథాన్ని పఠించకుండా గొప్ప విఘాతం కల్గించింది. ఇట్టి పరిస్థితుల్లో కొంతమంది భక్తులు దైవ ప్రేరణతో పోప్ శాసనాన్ని ధిక్కరించి, ప్రాణాలకు తెగించి సామాన్య మానవునికి అందుబాటులో ఉండే విధంగా బైబిల్ అనువాదాలకు పూనుకున్నారు.

ఉత్తర ప్రాచ్య దేశాలలో క్రైస్తవ్యం మొదటిగా క్రీస్తు శకం మూడవ శతాబ్దంలో ఐర్లండ్‌లో మొగ్గతొడిగిన దాఖలాలు వున్నాయి. ఆరవ శతాబ్దంలో 'ది బుక్ ఆఫ్ ఆర్మగ్' (నూతన నిబంధన) పాక్షికంగా ఐరిష్‌లోనూ, పాక్షికంగా లాటిన్‌లోనూ లభ్యమైందని తెలుస్తోంది. (ఆర్మాగ్ ఉత్తర ఐర్లండ్‌లో ఒక ప్రాంతం). సుమారు పందొమ్మిది వందల ఏళ్లై సంవత్సరాల క్రితం పూర్తియైన బైబిల్ గ్రంథం ప్రపంచ వ్యాప్తంగా నేటికి రెండువేల భాషల్లో పూర్తిగానో, పాక్షికంగానో అనువదించబడి ప్రపంచ వ్యాప్తంగా నాలుగింట మూడువంతుల ప్రజల ఆత్మల విమోచన సాధనంగా అంగీకరించబడింది.

ఈ బైబిల్ గ్రంథ అనువాద చరిత్ర త్రవ్వి తీయాలంటే - సుమారుగా క్రీ.శ. నాల్గవ శతాబ్దాంతానికి జెరోం అనే డాల్మేషియన్ ప్రీస్ట్ హిబ్రూ భాష నుండి వ్యావహారిక లాటిన్ భాషలోనికి అనువదించాడు. జెరోమ్ అనువాదాన్నే (లాటిన్ వల్గేట్ = వ్యవహారిక లాటిన్ భాష) కొంత మార్పులతో రోమన్ కథోలిక్ చర్చి అధికార బైబిల్‌గా వాడుకొంటోంది. ఆరవ శతాబ్ది కాలంలో రోమ్‌లో బహు కొద్ది మందికి మాత్రమే గ్రీక్ భాషతో పరిచయం ఉన్నందువలన జెరోం లాటిన్ అనువాద బైబిల్ ప్రాచుర్యం పొందింది. 597వ సంవత్సరంలో అగస్టిన్ ఆఫ్ క్యాంటర్బరీకి పోప్ పంపిన లాటిన్ బైబిల్ ఉత్తర ప్రాచ్యదేశాలకు వచ్చిన మొట్టమొదటి సంపూర్ణ బైబిల్ అని పరిగణించబడుతోంది. బైబిల్ స్టీవెన్ లాంగ్టన్ 1228 లో అధ్యాయాలుగా విభజించాడు.

విక్లిఫ్ 1382లో లాటిన్ భాష నుండి సంపూర్ణ బైబిల్ గ్రంథాన్ని ఇంగ్లీష్ లోనికి అనువదించాడు. అందుచేత విక్లిఫ్ ప్రప్రథమ ప్రొటెస్టాంట్ రిఫార్మర్‌గా పేరు పొందాడు. అయితే విక్లిఫ్ అసంపూర్తిగా విడిచిన ఇంగ్లీష్ బైబిల్‌ను జాన్ పర్వీ 1388లో పూర్తి చేశాడు. తదుపరి 1523లో మార్టిన్ లూథర్ జర్మన్ భాషలోనికి అనువదించిన క్రొత్త నిబంధన వెలువడింది. అదే కాలంలో ఇంగ్లండ్‌లో విలియం టిండేల్ ఆంగ్ల అనువాదం ముద్రితమైంది. బైబిల్‌ను అనువదించినందుకు విక్లిఫ్ ను రోమన్ కేథలిక్ సంఘం స్తంభానికి కట్టి ఊపిరాడకుండా చంపి తరువాత శరీరాన్ని కాల్చివేసింది. ఆర్ నాథన్ అనే దైవజనుడు పాత నిబంధన గ్రంథాన్ని 1448లో వచనాలుగా విభజించాడు. 1551లో రాబర్ట్ స్టిఫేనాస్ నూతన నిబంధనను వచనాలుగా విభజించాడు.

టిండేల్, మార్టిన్ లూథర్ల సహకారంతో 1535లో మైల్స్ కవర్డేల్ 'అనువాదకుని స్థల వివరణ' లేకుండా తన ఇంగ్లీష్ అనువాదాన్ని ముద్రించాడు. ఈ బైబిల్ 1553 -58 కాలంలో క్వీన్ మేరి హయంలో కొంతమంది పండితులచే

సవరణ కాబడి అధ్యాయాలుగా, వచనాలుగా విభజించబడి 'జెనీవా బైబిల్' గా 1560లో ప్రచురించబడి అన్ని సంఘాల్లోనూ వాడబడింది. 1539లో టిండేల్, కవర్డేల్ తర్జుమాలను పరిగణలోనికి తీసుకొని జాన్ రోజర్స్ సిద్ధపరచిన సంపూర్ణ ఇంగ్లీష్ బైబిల్ బిషప్ క్రాన్మార్ ఆధ్వర్యంలో 1537లో అప్పటి బ్రిటిష్ ప్రధాని ఆలివర్ క్రామ వెల్ సహాయంతో ' అధికార బైబిల్ హోదాకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. 1568లో ఈ బైబిల్ మరోమారు అధ్యాయాలు, వచనాలుగా విభజింపబడి 1611లో నాల్గవ కింగ్ జేమ్స్ రాజముద్రతో 'అధికార బైబిల్' గా వాడుకలోనికి వచ్చింది. దీని తరువాత అనేక తర్జుమాలు చోటు చేసుకున్నాయి. కాలం గడచేకొలది ప్రజలకు మరింత అందుబాటులో వుండాలనే ఆశతో అనేకుల బైబిల్ ను వ్యవహారిక భాషల్లోనికి సిద్ధపర్చాలని ప్రయత్నిస్తున్నారు.

**తెలుగు బైబిల్ :**

సిరిసంపదల మాట ఎలావున్న భాషాసంపదకు భారతదేశంలో లోటు లేదు. ఆంత్రోపోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి లెక్కల ప్రకారం ఈ దేశంలో మూడువందల ఇరవై ఐదు భాషలున్నాయ్. అయినప్పటికి పాశ్చాత్య మిషనరీలు ఈ గడ్డపై అడుగు పెట్టేసరికి వ్యాకరణ గ్రంథాలుగాని, నిఘంటువులు గాని పుట్టలేదు. ఈ సమస్యే మిషనరీలకు ఒక సవాలైంది. "తమ దేవుని నెరుగువారు బలము కలిగి గొప్ప కార్యములు చేసెదరు" (దానియేలు 11:32 ) అనేది వీరి విశ్వాసానికి పునాదిరాయి. భారతావనిలో భాషాప్రావీణ్యానికి ఎంత ప్రాముఖ్యత వున్నప్పటికీ పై సమస్య తీర్చిన ఘనత మాత్రం పాశ్చాత్య మిషనరీలకే దక్కుతుంది.

ఆనాటికి పాశ్చాత్యులు తెలుగు భాషను 'గెంటూ' భాషగా పిలిచేవారు. 'గెంటూ' భాష మహోన్నతికి శ్రమించిన మిషనరీలలో రాబర్ట్ డి నొబిలి, బెంజమిన్ షుల్జ్, విలియం హావెల్, విలియం కేరి, జాన్ ఎడ్మండ్ పార్క్లు పేర్లను ప్రాముఖ్యంగా చెప్పుకోవాలి.

అర్వాచీనకాలంలోనైతే జార్జ్ సి.మారిన్, విలియం బ్రౌన్, డాగ్లెస్ సి. బ్రౌన్, హెన్రీ మార్టిన్ స్విడ్లర్, ఫ్రాన్సిస్ డబ్ల్యు. ఎల్లిస్, ఏ.డి.కేంప్‌బెల్, జె.మెకిల్, బి.ఎస్.బేలర్, జాన్ మార్డోక్‌లు ముఖ్యులు.

బెంజమిన్ షుల్జ్ (1690 -1760) జర్మన్ లూథరన్ మిషన్‌కు చెందిన దేనిష్ పౌరుడు. దక్షిణ భారతదేశంలోని 'ట్రాంక్విబార్' ప్రాంతంలో మిషనరీగా సేవ చేసినవాడు. ఈయన బైబిల్‌ను తమిళ, తెలుగు, హిందీ భాషలలోనికి అనువదించాడు. తమిళ భాషకు నిఘంటువు తయారుచేశాడు. ప్రభువు నేర్పిన ప్రార్థనను ఎనిమిది భారతీయభాషలలోనికి అనువదించి, తాళ పత్రాలమీద వ్రాయించి పంచిపెట్టిన గొప్ప సువార్తా దక్షత కలిగినవాడు. తమిళ ప్రాంతంలో తెలుగువారికి ప్రప్రథమంగా పాఠశాలలను నెలకొల్పినవాడు.

వ్యాకరణాలు, నిఘంటువులు లభించని కాలంలో ఒక పాశ్చాత్యుడు యీ దేశభాషలు నేర్చుకొని బైబిల్ లాంటి ఉద్గ్రంథాన్ని అనువదించాలంటే ఎంత కఠినమైన కృషిచేయాలో వేరే వివరించాల్సిన పనిలేదు. ఈ మహత్తర ప్రణాళికను పూర్తిచేయడానికి ఈయనకు పాతికేళ్లు పట్టింది. క్రొత్త నిబంధన గ్రంథాన్ని 1727లోను, పాత నిబంధన గ్రంథాన్ని 1732 లోనూ పూర్తిచేసినప్పటికి ప్రింటింగ్ ప్రెస్ సదుపాయం ఈ దేశంలో లేనందున ఈయన అనువదించిన తెలుగు బైబిల్ వెలుగు చూడలేకపోయింది. ఐనప్పటికి ఔత్సాహికుల అవసరార్థం షుల్జ్ గారి తెలుగు బైబిల్ పాత, కొత్త నిబంధనలు లండన్ లైబ్రరీలో భద్రపరచబడివున్నాయి. ఈయన అనువదించిన తమిళ బైబిల్ మాత్రం ట్రాంక్విబార్ లోనే అచ్చయింది. మరో మాటలో చెప్పాలంటే భారతదేశం బైబిల్ అనువాదకులందరికీ బెంజమిన్ షుల్జ్ పితామహుడని చెప్పుకోవాలి.

సమాజానికి, భాషకు మరి ముఖ్యంగా తెలుగు భాషకు షుల్జ్ మహోఘనుడు చేసిన బృహత్తరసేవకు భారతదేశం, ప్రముఖంగా భారతక్రైస్తవులు నిత్యకృతజ్ఞులు. ఈయన వ్రాసిన "నూరు జ్ఞాన వచనాల" (బుద్ధి కలిగిన తెలుగువాండ్ల లోపల ఒకడొకడికి పుణ్యంపు దొవ చూపించ్చె నూరు జ్ఞానవచనాల యొక్క చిన్న పుస్తకం ఇది) అనే పుస్తకం తెలుగులో మొట్టమొదటి అచ్చు పుస్తకం కావటం బెంజమిన్ షుల్జ్‌కు తెలుగు వాఙ్మయవనంలో కలిగిన గొప్ప గౌరవ స్థానం. దీన్ని 2006 లో రాజమంద్రి 'సెంటర్ ఫర్ సోషల్ చేంజ్' వారు సెరంపూర్ లైబ్రరీ నుండి సంగ్రహించి పునర్ముద్రించగా అప్పటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారిచే ఆవిష్కరించబడింది. ఈ గ్రంథం ఒరిజినల్ ప్రతి లండన్ లైబ్రరిలోనూ, జర్మనీ హేల్ సిటీలోనూ లభ్యమౌతోందని తెలుస్తుంది. తెలుగు భాషకు అచ్చు వేసే అక్షరాలు లేని కారణం చేత షుల్జ్ మహాఘనుడు తన స్వహస్తాలతోనే హేల్ సిటీలో సీసపు అక్షరాలు పోతపోయించి, ముద్రించి భారతదేశంలో ప్రజలకు ఈ గ్రంథాన్ని అందుబాటులోనికి తీసుకువచ్చాడు.

మధ్యధరా సముద్ర ప్రాంతంలో సుమారు పదిహేనువందల సంవత్సరాల కాలంలో క్రీస్తు శకం మొదటి శతాబ్దాంతం వరకు మోషేతో ప్రారంభమై వేర్వేరు వ్యక్తులచే రాయబడిన బైబిల్ గ్రంథాన్ని ఏ భాషలోనికి అనువదించాలన్నా కత్తిమీద సాములాంటిదే. పాత నిబంధన గ్రంథాలు హీబ్రూ భాషలోనూ, క్రొత్త నిబంధన గ్రంథాలు గ్రీకు, అరమాయిక్ భాషలోనూ వ్రాయబడ్డాయి. యేసుప్రభువు మాట్లడింది, బోధించింది యీ అరమాయిక్ భాషలోనే. క్రీస్తుకు పూర్వం మూడవ శతాబ్దంలో 'ఫారోస్' అనే ద్వీపంలో డెబ్బై ఇద్దరు పండితులు పాత నిబంధనను గ్రీకు భాషలోనికి తర్జుమాచేశారు. 'గ్రీకులకు ఒక మాట ఉంది' అనే నానుడి ఉండేది. గ్రీకు భాషలోని గొప్పతనమేమిటంటే ప్రతీభావానికీ ఒక మాటదొరుకుతుంది. ఉదాహరణకు యోహాను సువార్త ఇరవైఒకటో అధ్యాయంలో యేసు ప్రభువు పేతురును 'నీవు నన్ను ప్రేమించుచున్నావా?' అని ముమ్మారు అడిగాడు. మూడు పర్యాయాలు అడగడంలో ఆయన అంతర్యమేమిటి? ఇదే మాట ఇంగ్లీషులో నైతే "lovest thou me (KJV) "Do you love Me (NIV)" అని చెప్పబడింది కానీ గ్రీకు భాషలో మాత్రం భావోద్రేకాలు బట్టి 'ఉరోస్', 'అగాపే' అనే మూడు పదాలు వాడబడ్డాయి. అంటే ఒక స్నేహితునివలె, భార్యాభర్తలవలె, ఉదార స్వభావునివలె నన్ను ప్రేమిస్తున్నావా అనే భావాలతో యేసు పేతురును ప్రశ్నించినట్లుగా వుంది. గ్రీకేతర భాషల్లో ఈ పదసముదాయం కనబడదు. అందుచేత తర్జుమా పనిలో తగిన పదాలు వెతుక్కోవడం అడవిలో నేరేడుపళ్లు వెదుక్కోవడం లాంటిది. రెండోది వ్యాకరణం సమస్య. కాలం మారినట్టే వ్యాకరణం కూడా మారుతుంది. అందుచేత మోషే వ్రాసిన గ్రంథాలలో కాలనిబద్ధత (Tense) తెలుసుకోవాలంటే అప్పట్లో వాడుకలో నున్న వ్యాకరణావగాహన కావాలి. అక్షరాల్లో వాడబడే 'అచ్చులు' మూడో సమస్య. అనగా కొన్ని భాషల్లో అచ్చులు తక్కువగా వుంటాయి. ఉదాహరణకు హీబ్రూ భాష, ఈ భాషలో 'యెహోవా' అనే పదం వ్రాయాలంటే 'YHWH' అని వ్రాయాలి. కారణం అక్షర మాలలో తగినన్ని అచ్చులు లేకపోవడం. నాల్గవ సమస్య సందర్భ సహిత వివరణ. ఒక సన్నివేశం ఏ సందర్భంలో జరిగింది అనేది తెలియకపోతే నిర్దేశించబడిన భావం మరుగైపోతూంది. చివరిగా రాసే వ్యక్తి యొక్క భావోద్రేకాలను బట్టి భాష నడుస్తుంది. ఇవన్నీ గమనించుకొని అనువాదం చేయకపోతే 'కోకిల' 'కాకి' అవుతుంది పై పెచ్చు "ఎవడైనను వీటితో మరి ఏదైననూ కలిపిన యెడల ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్లు దేవుడు వానికి కలుగజేయును. ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో తీసివేసినయెడల దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను, పరిశుద్ధ పట్టణములోను వానికి పాలు లేకుండచేయును" ( ప్రకటన 22:18, 19) అనే భయం.

ఫిలిప్ ఫేబ్రీషియస్ అనే మరో జర్మన్ లూథరన్ మిషనరీ మద్రాసులో కాపురముండి తెలుగు, తమిళ భాషల్లోనికి బైబిల్ను అనువదించినప్పటికీని అవి కూడా అముద్రితాలుగానే మిగిలిపోయాయి. కెప్టెన్ డాక్స్ అనే ఈస్ట్ ఇండియాకంపెనీ ఉద్యోగి తెలుగులోనికి బైబిల్ తర్జుమా చేస్తూనే జ్వరపీడితుడై చనిపోయిన కారణంగా ప్రారంభించిన పని పూర్తి కాలేదు.

భారత దేశంలో బైబిల్ అనువాదకులందరిలోను అగ్రగణ్యుడు విలియం కేరీ. ఈయన ఇంగ్లండ్‌నుండి వచ్చిన బాప్టిస్ట్ మిషనరీ. కలకత్తా (కోల్కత్తా) సమీపంలో సెరంపూర్ (శ్రీరాంపూర్) లో 1793 నవంబరు 11వ తేది నుండి ఈయన సేవ ప్రారంభమైంది. సేవపై ఈయనకున్న మక్కువ, సమర్పణాబుద్ధి భారతావనిలో కాలుమోపింది మొదలు మరెన్నడూ స్వదేశంవెళ్లడానికీ, బాల్యమిత్రులనూ కలవడానికీ ప్రయత్నించనీయలేదు, ఈయన బైబిల్ని బెంగాలీ, హిందీ, ఒరియా, మరాఠీ, తెలుగు, కన్నడ, తమిళ భాషల్లోనికి అనువదించాడు.

నిజానికి 1805లోనే సెరంపూర్ మిషనరీ విలియం కేరీ బైబిల్‌ను తెలుగులోనికి అనువదించడం ప్రారంభించి 1811కు పూర్తి చేశాడు. 1812వ సంవత్సరం మార్చ్ 10వ తేదిన సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో అచులోనున్న ఈయన తెలుగు క్రొత్తనిబంధన బూడిదైపోయింది. ప్రెస్ కూడా తగలబడిపోయింది. కృషి మసైపోయినా ఆశ ఆవిరికాలేదు. సమయం వృథా చేయక తన పనిని పునఃప్రారంభించి ఆరేళ్ళతరువాత, అనగా 1818లో ఈయన అనువదించిన తెలుగు క్రొత్త నిబంధన మద్రాసులో అచ్చొత్తించాడు. శ్రమకు తగిన ఫలితం లభించింది. మరో మూడేళ్లలో, పాత నిబంధనలోని మొదటి అయిదు గ్రంథాలను అచ్చువేయగలిగాడు. కొందరి సహకారంతో పూర్తిగా గాని, భాగాలుగా గాని, మొత్తం నలభై భారతీయ భాషల్లోనికి బైబిల్‌ను అనువదించిన నిత్య శ్రామిక కృషీవలుడు కేరీ.

1804లో జార్జ్‌క్రాన్, అగస్టస్ డి.గ్రాంజెస్ అనే లండన్ మిషన్ సొసైటీకి సంబంధించిన ఇద్దరు మిషనరీలు విశాఖపట్నం చేరుకొన్నారు. తెలుగులో బైబిల్ లేకపోవడం సువార్త సేవకు అవరోధమని గ్రహించి వెంటనే వీరు పనికి పూనుకున్నారు. 1808లో జార్జ్‌క్రాన్ కాలధర్మం చెందాడు ఆనందరాయర్ అనే మహరాష్ట్రానికి చెందిన బ్రాహ్మణ క్రైస్తవుని సహకారంతో డి. గ్రాంజస్ ఈ పనిని కొనసాగించాడు.

ఆనందరాయుడు అసలు పేరు సుబ్బారాయుడు. తండ్రి అత్రేయ గోత్రానికి చెందిన తిమ్మయ్య. డి.గ్రాంజెస్ నేరుగా గ్రీకు భాష నుండి అనువదించగా, ఆనంద రాయర్ తమిళ భాషనుండి తర్జుమా చేశాడు.1810 నాటికి వారి నూతన నిబంధన కొరింథీయులకు పౌలు వ్రాసిన మొదటి పత్రిక వరకు పూర్తయే సరికి డి.గ్రాంజెస్ ప్రభువు సన్నిధికి చేరుకున్నాడు. వీరి మత్తయి, మార్కు, యోహాను సువార్తలను 1812లో కలకత్తా కరస్పాండింగ్ కమిటీ వారు ఆర్థిక సహాయమందించి ప్రచురణకు సహకరించారు. అచ్చులో వచ్చిన మొదటి తెలుగు బైబిల్ యిదే. తరువాత 1829 లో వీరి క్రొత్తనిబంధన, 1831లో పాతనిబంధన ప్రింట్‌కు నోచుకున్నాయి. "మత్తై చేత రాయబడిన శుభవర్తమానము" 103 పుటల పుస్తకాన్ని మద్రాస్ ఆగ్జిలరీ బైబిల్ సొసైటీ వారు 1840లో బళ్ళారి మిషన్ ప్రెస్‌లో అచ్చువేశారు.

బైబిల్ అనువాదకులుగా చెప్పుకోదగ్గ మిషనరీలలో ఎడ్వర్ ప్రిచట్ సేవను కూడా గుర్తుచేసుకోవాలి. ఈయన 1812లో విశాఖపట్టణం చేరుకొని ఆనందరాయర్, జాన్ గోర్డన్‌ల సహాయంతో క్రొత్త నిబంధనను అనువదించాడు. వీరి క్రొత్త నిబంధన 1818లో ప్రచురించబడింది. ఆ మీదట ప్రిచెట్ 1824లోను, జాన్ గోర్డన్ 1828లోను ప్రభువు పిలుపునందుకొన్నారు. అదే సమయంలో బళ్ళారిలోని లండన్ మిషనరీ సొసైటీకి చెందిన జె.రీడ్ అనువదించిన 'ఆదికాండము' 1841 లో ముద్రించబడింది. మద్రాసులోనూ, కొన్ని తెలుగు ప్రాంతాలలోనూ నివసించిన కొందరు పాశ్చాత్యుల కృషి ఫలితంగా నాలుగు సువార్త గ్రంథాలు, అపోస్తలుల కార్యముల గ్రంథం, రోమా పత్రిక 1844లో అచ్చువేయబడ్డాయి. వీటివెంటే సంఖ్యాకాండము, ద్వితీయోపదేశకాండము, దినవృత్తాంతముల గ్రంథాలు పాఠకులకు ప్రదర్శనమిచ్చాయి.

తెలుగు భాషను ప్రేమించి కృషిసల్పిన ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగులలో సి.పి.బ్రౌన్ నామం చిరస్మరణీయం. సివిల్ సర్వెంట్‌గా ఉద్యోగం చేస్తూ లూకా సువార్తను తెలుగులోనికి అనువదించి 1838లో ప్రచురించాడు. ఈయన బైబిల్‌ను పూర్తిగా అనువదించి 1853లో మద్రాస్ ఆక్జిలరీ వారికి ఇచ్చినప్పటికీ అది అచ్చులోకి రాలేదు. ఈయన ఇంగ్లీషునుండి తెలుగునుండి ఇంగ్లీషుకు నిఘంటువులను, తెలుగు వ్యాకరణ గ్రంథాన్ని వ్రాసి ముద్రించాడు. 1855లో బ్రౌన్ బైబిల్‌లో కొన్ని భాగాలు అచ్చైన తరువాత ఆ పని ఇక ముందుకు సాగలేదు. పాత బ్రౌన్ అనువాద తెలుగు బైబిల్ లండన్ బైబిల్ హౌస్ వారి లైబ్రరీలో నేటికీనీ భద్రంగా వుంది.

అలానే జె. రీడ్ అనే ఎల్. ఎం. ఎస్ మిషనరీ బళ్ళారిలో ఆదికాండము1841లో అనువదించగా అదే సంవత్సరంలో మద్రాసు ఆక్జిలరీ ద్వారా ప్రచురించబడింది.

లండన్ మిషనరీ సొసైటీకి సంబంధించిన జె.డబ్ల్యు. గోర్డన్, ఆర్.డి. జాన్స్టన్ లు ప్రప్రథమంగా తెలుగు తర్జుమా కమిటీని 1844లో ఏర్పాటుచేశారు.వీరి కృషి ఫలించి 1854లో పాతనిబంధన ముద్రించబడి 1857లో సవరించబడింది. తెలుగులో తొలి సంపూర్ణ బైబిల్ గ్రంథం 1860లో మద్రాస్ ఆక్జిలరీ వారిచే ప్రచురించబడింది. దీనికి తెలుగు క్రైస్తవ కవితా లోకానికి ఆద్యుడు, కవి సార్వభౌముడుగా పేరుగాంచిన రెవ.పురుషోత్తమ చౌధరి జాన్‌హే, వార్డ్ లా లకు ఆంధ్రీకరణలో సహకరించాడు, సవరణలు జరుగుతూనే ఉన్నాయి. ఇదే సమయంలో జాన్స్టన్ గోర్డన్‌లకు సహకరిస్తూనే వార్డ్‌లా, జాన్ హేలు గ్రీకు భాషనుండి క్రొత్త నిబంధనను అనువదించి 1856 ముద్రించారు.

జాన్ హే, జె.ఎస్. వార్డ్‌లా ల బైబిల్ తర్జుమాను సవరించి పాతనింబధన మొదటి ఎనిమిది పుస్తకాలు 1863లో అచ్చువేశారు. తెలుగు బైబిల్ అనువాద సవరణకొరకు మరో కమిటీ ఏర్పాటు చేయబడింది. దీనికి అధ్యక్షుడు జాన్ హే. ఈ కమిటీలో సహకరించిన సంఘాలు -1. నెల్లూరులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషన్, 2. నాయుడుపేటలోని హెర్మన్స్ బర్గ్ లూథరన్ మిషన్, 3. గుంటూరులోని లూథరన్ మిషన్ జనరల్ సినడ్, 4.రాజమండ్రిలోని లూథరన్ మిషన్ జనరల్ కౌన్సిల్, 5. ఏలూరులోని చర్చ్ మిషన్ సొసైటీ, 6. నర్సాపురంలోని ప్లీమత్ గోదావరి డెల్టా మిషన్. 7. విశాఖపట్నం, బళ్లారిలోని లండన్ మిషనరీ సొసైటి. 1873 లో ఈ కమిటీ రాజమండ్రి జడ్జి హెన్రీ మారిస్ గారి ఇంటిలో సమావేశమయింది. ఈ కమిటీ కృషి ఫలితంగా 1878లో కొత్తనిబంధన ఆమోదించబడింది.

1879లో పదకొండు మంది సభ్యులతో ఒక కమిషన్ ఏర్పడింది. వీరు కూడా సవరణకు పూనుకున్నారు. దీనిలో అధ్యక్షుడుగా డా.చెంబర్లేన్, సభ్యులుగా రెవ. హే. బ్యావెట్, ఏలూరు చర్చ్ మిషన్ సొసైటికి చెందిన డా. అలెగ్జాండర్, క్రైస్తవ భాషాభివృద్ధినీ సమాజానికి చెందిన రెవ.క్లే, లండన్ మిషన్‌కు చెందిన రెవ. లూయిస్, రాజమండ్రి లూథరన్ మిషన్‌కు చెందిన డా. హెచ్.సి.స్మిత్ ఉన్నారు. వీరు సంవత్సరానికి రెండు నెలలు కూడుకొని సవరణ పనిలో శ్రమించారు. 1884లో పూర్తి బైబిల్ తెలుగులో ప్రచురించడం జరిగింది. వీరితో కలసి స్వదేశీయులైన రెవ.డి.అనంతం, రెవ.బి.సీనయ్య పని చేశారు. చివరిగా 1889లో ఒక ప్రత్యేక బైబిల్ సవరణ సంఘము ఏర్పాటు చేయబడింది. దీనిలో గుంటూరు లూథరన్ మిషన్ కు చెందిన రెవ.

డా.ఎల్.ఉల్ఫ్ అపారమైన కృషి జరిపారు. 1902లో వారు సెలవు మీద అమెరికా వెళ్ళినందున వారి స్థానం రెవ.డా.జాన్ ఆబర్లీ చేత పూరించబడింది. వీరితో బాటు నర్సాపురం గోదావరి డెల్టా మిషన్‌కు చెందిన జాన్ బీర్, చాంబర్లీన్, కెనేడియన్ బాప్టిస్ట్ మిషన్‌కు చెందిన జాన్ హే, రెవ.లేమన్ జ్యూవెట్, రెవ.ఎ.వి.టింపనీ ఉన్నారు. ఈ కమిటీకి చాంబర్లీన్ అధ్యక్షుడు.

భాషా, పద పరమైన దోషాలను సవరించడానికి చాలా కమిటీలు నియమించబడ్డాయి. 1911 వరకు సవరణలు జరుగుతూనే ఉన్నాయి. 1911లో సవరించబడిన పూర్తి బైబిల్ అందరికీ ఆమోద యోగ్యమైంది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం అప్పటి ఆంధ్ర క్రిస్టియన్ కౌన్సిల్ కార్యదర్శి అయిన రెవ. డా. ఇ. ప్రకాశం గారి అధ్యక్షతన మరో సవరణ కమిటీ ఏర్పాటైంది. ఆ విధంగా మనం ప్రస్తుతం వాడుకొంటున్న పరిశుద్ధ గ్రంథం 1953లో ప్రచురితమైంది.

ఏలూరు సమీపంలో లక్కవరం జమిందారు శ్రీ రాజా మంత్రి ప్రగడ భుజంగరావు హైందవుడైనప్పటికీ క్రైస్తవ్యాన్ని ప్రేమించి మత్తయి, లూకా, యోహాను, సువార్తలను తెలుగులో పద్యశైలిలో వ్రాశాడు. గుంటూరు జిల్లా గురజాలలో నివసించిన అమెరికన్ బాప్టిస్ట్ మిషనరీ ఓ. ఈ. హ్యూగ్రేన్ మత్తయి, లూకా, యోహాను సువార్తలను తెనిగించి 1927 లో ప్రచురించాడు. అదే సమయంలో శ్రీ జేమ్స్ భక్తుల్ నాలుగు సువార్తలను తెలుగులోనికి అనువదించాడు.

గత నాలుగు దశాబ్దాలుగా మరి కొందరు కొంత ఆసక్తిని కనుపరచి తెలుగు వాడుక భాషలోనికి బైబిల్‌ను అనువదించడానికి ప్రయత్నించారు. వీరిలో ప్రథముడు కాకినాడకు చెందిన జి.ఆర్.లార్స్, వీరి క్రొత్త నిబంధన గ్రంథము 1979లో ప్రచురితమైంది. గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జి.ఆర్.క్రో ప్రచురించిన పవిత్ర గ్రంథం 1984లో ప్రచురింపబడింది. ఇది ఇండియా బైబిల్ లిటరేచర్ వారి ద్వారా పంపిణీ అయింది. అలానే బైబిల్ సొసైటీవారు డా॥విక్టర్ ప్రేమసాగర్ గారి అధ్యక్షతన నూతనానువాదం నిమిత్తం ఒక కమిటీని వేయడం జరిగింది.

క్రో మహాశయుని తెలుగు బైబిల్‌ను అనువాదకులు పరిశుద్ధ గ్రంథానికి బదులుగా పవిత్ర గ్రంథం గా పేర్కొన్నారు. దీన్ని ఇండియా బైబిల్ లిటరేచర్ వారు ప్రచురించారు. పాత, కొత్త నిబంధనలను పాత, ఒడంబడికలుగా వ్యవహరించారు. పాత ఒడంబడికలోని మొదటి ఐదు గ్రంథాలను ఆరంభాలు, దాస్య విముక్తి, యాజి ధర్మ విధులు , ఎడారి ప్రయాణాలు, ధర్మోపదేశం అనే విధంగాను, క్రొత్త ఒడంబడికలో మొదటి నాలుగు పుస్తకాలను సువార్తలుగా కాకుండా శుభవార్తలు గాను, అపోస్తలుల కార్యముల గ్రంథాన్ని "క్రీస్తు రాయబారుల చర్యలు" గాను, పత్రికలను లేఖలుగాను వీరు ఉపయోగించారు. తీతును ఇంగ్లీషు పేరుతో టైటస్ గానే వాడారు. ప్రకటన గ్రంథాన్ని "ప్రత్యక్షం" అని మార్చారు.

ఇవిగాక రక్షణ సైన్యం వారు ఒక బైబిల్ ప్రచురించారు. వారి బైబిల్ కూడా క్రైస్తవేతరులకు అనుకూలమైన వాడుక భాషలో వెలువడింది. తెలుగు బైబిల్ అనువాదాల్లో అత్యాధునికమైంది డబ్ల్యు బి టి సి వారి బైబిల్. ఇది 2010 లో ఆవిష్కరించబడింది. ఇది సరళమైన తెలుగు భాషలో తయారుచేయబడింది. దీని పేరు పరిశుద్ధ బైబిల్ . అదే విధంగా కృప పరిచర్య వారు ప్రచురించిన వ్యాఖ్యాన సహిత వాడుక భాష బైబిల్ కూడా పంపిణీ చేయబడింది. రోమన్ కథోలిక్కులు కూడా ఒక అడుగు ముందుకు వేసి వాడుక భాషలో తెలుగు బైబిల్ క్రొత్తగా కొంత ఉపయుక్తమైన నోట్స్‌తో ప్రచురించారు.

ప్రపంచ జనాభాలో ఐదింట మూడు వంతుల ప్రజలు ఆరాధనా భావంతో పఠించే బైబిల్ గ్రంథం ఈనాటికి సుమారు రెండువేల భాషల్లో లభ్యమౌతూంది. ఇంగ్లీషులోనైతే అనేకానేక తర్జుమాలు వెలువడ్డాయి.వందలాది దైవజనులు భారంతో కూడిన బాధ్యతను తమ భుజాలపై నెత్తుకున్నారు. వందల కోట్ల ప్రజల జీవితాలు ఈ గ్రంథం వలన ప్రభావితమయ్యాయి.

వాక్యరూపంలో సాక్షాత్కరించే దేవుని తెలుసుకోవడానికి భాష ప్రధానమైనది. భారత దేశంలో ఈ గ్రంథం లభ్యం కావడం ఈ గడ్డకు లభించిన పుణ్యమని చెప్పుకోవాలి. క్షణికమైన యీ భూమిపొరలు అక్షయము, అనంతమునైన క్రొత్త ఆకాశానికీ, క్రొత్త భూమికీ తరలిపోవడానికి మార్గమైన బైబిల్ గ్రంథం ప్రభువు రాకడ వరకు భూమియందంతట అన్ని మతాలు, జాతులు వారికి దైవకృపలో లభ్యం కావాలని ప్రార్థిద్దాం!

# *Let Us Rise Up and Build*

***Nehemiah 2:18***

*Dr.Joseph Paturi*

Jerusalem is called the holy city. It is the city of God. The Lord set His name in Jerusalem. The wall of Jerusalem was broken down and its gates were burned with fire. For the city wall to remain in ruins was not a good thing. It left the city open to attack by the enemies. It also prompted ridicule from neighboring powers. Jerusalem, the city of God with its unrepaired wall also gave the unbelievers a reason to scorn God. This news knocked Nehemiah down. He mourned with a heavy heart for numerous days. He wept and prayed when he heard the news of the condition of the wall.

In his anguish Nehemiah approached the great and awesome God. In his misery he turned to the God of heaven. He sought the supernatural source of all blessings. He looked to the Lord, who keeps His covenant and mercy for those who love and obey His commandments. He turned to the omnipotent and almighty God with fasting and prayer. Nehemiah was not only concerned about the wall and gates, but he was also concerned about the remnant survivors who were left of the captivity there in the province in great affliction and reproach. The rebuilding project was also about fortifying the fallen. It was also about reconstructing the crushed. It was also about removing reproach. It was also about defeating distress. Rebuilding the wall and repairing the gates were aimed at renewing and restoring Israel's relationship with God.

**I. THE DISTRESS**

Nehemiah 2:17a "Then I said to them, Ye see the distress that we are in, how Jerusalem lieth waste, and its gates thereof are burned with fire."

Jerusalem was lying in waste. The gates were burned with fire. During the Babylonian captivity Jerusalem had been destroyed. The people of God were taken into exile. They were removed from their homeland. The Babylonians carried away both the treasures of God's temple and the king's palace. Babylonianscarried all the captains, mighty men of valor and craftsmen.

The intense affection of Jerusalem in the heart of God's people is expressed in Psalm 137. The Psalmist captures the brokenness and sorrow of the captives. It is not a song for those unwilling to address the painful realities. But now they have been released from Babylonian captivity, they were liberated and they could return to Jerusalem. Many did return with Ezra to rebuild the Temple. But restoration was not complete. The survivors were in great distress.

Jerusalem is literal but it is also symbolic. It was the dwelling place of God. But God no longer dwells in a temple made with hands. Paul says, "ye are the temple of the living God".The Spirit of God dwells in the heart of a believer. Every person we encounter is a place God desires to dwell. People are in great distress.

**II. THE DISCUSSION**

Nehemiah 2:17b-18a "Come and let us build up the wall of Jerusalem, that we be no more a reproach. Then I told them of the hand of my God which was good upon me;as also the king's words that he had spoken unto me."

Nehemiah was a role model for leadership. He was broken by the facts of Jerusalem. He was burdened. He was faithful and wise enough to pray. He was courageous enough to act. He was the king's cupbearer. He held a prestigious position. But his purpose was not found in his position. His purpose developed from his spiritual vision.

When the king noticed the problem, he said to Nehemiah "for what dost thou make request?" Nehemiah did not answer immediately, instead he prayed to the God of heaven. He believed that the Lord will let him know what to do with this opportunity. The hand of God was good upon Nehemiah. God placed Nehemiah in a unique position because there was a divine purpose for him to fulfill. God moved the king's heart to grant Nehemiah the time he needed. God moved the king's heart to give Nehemiah the legal right to do the work. God moved the king's heart to give Nehemiah the material resources to do the work. The king granted everything that Nehemiah requested.

Nehemiah purposed in his heart, "that we be no more a reproach". The word reproach means disgrace, contempt or state of dishonor and low status. Nehemiah was attempting to elevate people of lower status. This is exactly what Jesus did in His ministry.

**III. THE DECISION**

Nehemiah 2:18b "And they said, Let us rise up and build. So they strengthened their hands for this good work."

Nehemiah spent three days in Jerusalem. During the night he inspected the situation. He kept his plan undisclosed until he was ready. Nehemiah formulated the plan before discussing it with "the rulers", "the Jews", "the priests,' "the nobles" and "the rest".

Nehemiah said to them that "the hand of my God which had been good upon me, and also of the king's words that he had spoken to me." Nehemiah was ordained by God. He was approved by the king. God gave him the vision and so He also provided the provision.

After they heard the facts, they said "let us rise up and build.' Nehemiah motivated them. Nehemiah inspired them. They saw the problem. They understood the purpose. They accepted the plan. They set their hands to this good work. Then they formed a partnership. They became a team. They renewed their fellowship. They were united. They were in it together. As a result the people just needed only 52 days to rebuild the city wall that had been in ruins for 120 years.What an accomplishment! Praise the Lord!

**CONCLUSION**

What's our plan? Let's pray. Let's look more closely at the problem. Let's keep serving, growing, and working. Dear child of God, let's face the facts. We need God's people to serve faithfully with loyalty, dedication and commitment. We need God's people to use their spiritual gifts and talents in tune with the purpose and plan of the church and carry out the Great Commission.

The despisers did not discourage the determination of the people. Nehemiah 2:19-20 states that "when Sanballat the Horonite, Tobiah the Ammonite and Geshem the Arabian heard of it, they laughed at us and despised us and said, What is this thing that you are doing? Will ye rebel against the king?

Then answered I them, and said unto them, the God of heaven Himself willprosper us; therefore we His servants will arise and build, but ye have no portion, nor right nor memorial in Jerusalem."Likewise let us not allow the Sanballats, Tobiahs, and Geshems to discourage or dissuade our determination.

So let us rise up and build....

Let us rise up and build our churches

Let us rise up and build our denominations

Let us rise up and build our associations

Let us rise up and build our fellowships

Let us rise up and build our conferences

Let us rise up and build god honoring ministries

Let us rise up and build godly leadership

Let us rise up and build the communities we live in

Let us rise up and build unity and cooperation

Let us rise up and build healthy relationships

Let us rise up and build a lifestyle of prayer

Let us rise up and build godly families

Let us rise up and build godly marriages

Let us rise up and build our children

Let us rise up and build our youth

Let us rise up and build our women

Let us rise up and build our men

Let us rise up and build solid Bible training institutions

Let us rise up and build quality Biblical literature

Let us rise up and build our passion for souls

Let us rise up and build our commitment to missions

Let us rise up and build our compassion for the needy people

Let us rise up and build resources for God's work

Let us rise up and build sound Biblical worldview

Let us rise up and build a godly legacy for the posterity

May God bless our efforts for His glory and honor!

# ఆరోగ్యకరమైన సంఘమును కట్టుట

(ఎఫెసీ 4: 1-16; అ. కా. 2: 42-47; 1 కొరింథీ 12: 1-31, ముఖ్యంగా 13 మరియు 27; 1 పేతురు 2: 4-12; 4: 10, 11; రోమా 12: 3-8; )

© రెవ. సుధాకర్ మొండితోక

(sudhakar@mondithokas.com)

**ఉపోద్ఘాతం:** క్రైస్తవ సంఘము అంటే ఏమిటి? సంఘమునకు ప్రభువు ఇచ్చిన వేర్వేరు విధములైన గుర్తింపు (identity) ఏమిటి? సంఘము ఎలా ఉండాలని దానిని ఏర్పరచిన లేక స్థాపించిన మరియూ కడుతూఉన్న దేవుడు కోరుకుంటున్నాడు? ఈప్రశ్నలకు సరియైన సమాధానములు దేవుని వాక్యములోనుంచి వెదకి తెలుసుకోవలసిన అవశ్యకత చాలా ఉన్నది. ఎందుకంటే, సంఘము ఎలా ఉండాలో అలా వుంటే ఆరోగ్యకరంగా వున్నట్లు లేకపోతే అనారోగ్యంగా వున్నట్లు. శరీరము ఎలా ఉండాలో అలా వుంటే ఆరోగ్యకరంగా వున్నట్లు. అలా కాకుండా వేరే విధంగా వుంటే అనారోగ్యకరంగా వున్నట్లు. అప్పుడు కొన్ని పరీక్షలు చేసి సమస్య ఎక్కడ ఉన్నదో తెలుసుకొని అప్పుడు సరిచేయడానికి లేక బాగు చేయడానికి ప్రయత్నిస్తారు. మనం కూడా సంఘము విషయములో అలాగే చెయ్యాలి. కాబట్టి అంశము క్రింద ఇవ్వబడిన వాక్యభాగాలను చదివిచూస్తే మనము లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానములు తెలుసుకోగలము మరియు మన సంఘములు ఎలా వున్నాయో గుర్తించి అవసరమైన చర్యలు కూడా తీసికోగలము. ఆరోగ్యకరమైన సంఘములను కట్టాలంటే ఈప్రక్రియ ఎంతో అవసరమైయున్నది. ఆరోగ్యకరమైన స్థానిక సంఘములను ఎప్పుడైతే కడతామో లేక కట్టటానికి పూనుకుంటామో అప్పుడే ఆరోగ్యవంతమైన సార్వత్రిక సంఘమును కట్టుటలో మనవంతు బాధ్యతను నిర్వర్తించి సంఘమును కట్టుచున్న ప్రభువుతో సహకరించిన వాళ్ళమౌతాము. కాబట్టి ఇప్పుడు ఆరోగ్యవంతమైన సంఘమును గురించి ప్రభువు ఏమి చెబుతున్నారో చూద్దాం.

## 1. క్రీస్తు శరీరమైన (శరీరముతో పోల్చబడిన) సంఘము:

"అటువలె, మీరు క్రీస్తుయొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములై యున్నారు" (1 కొరింథీ 12: 27 మరియు అన్ని వచనాలు; రోమా 12: 3-8) అని వ్రాయబడిన విషయము మనందరికి తెలుసు. ఈపోలిక ద్వారా దేవుడు సంఘాన్ని గురించి అనేకమైన గొప్ప సత్యాను తెలియజేయుచున్నాడు. కొన్ని ముఖ్యమైన వాటిని ఇప్పుడు చూద్దాము.

**సంఘము శరీరము వలే వుంటే ఆరోగ్యముగా వున్నట్లు మరియు అలా కాక పోతే అనారోగ్యంగా వున్నట్లు:** ప్రతి అవయానికి ఒక పని/భాధ్యత వుంటుంది మరియు ప్రతి అవయము తన పని జరిగి స్తుంటే శరీరము ఆరోగ్యముగా వుంటుంది. అవయవాలన్నీ అవసరమైనవి మరియు ప్రాధాన్యత కలిగినవి. అవయాలమధ్య సమన్వయము మరియూ సహకారము మాత్రమే వుంటాయి కానీ పోటీ ఏమాత్రము వుండదు. అలాగే సంఘము లోని ప్రతి వ్యక్తికి ఎదో ఒక కృపావారము అనుగ్రహించబడినది. ప్రతి వ్యక్తి తన కృపావరాన్ని ఉపయోగించి చెయ్యవలసిని పరిచర్య/పని చేస్తుంటే సంఘము ఆరోగ్య కరంగా వుంటుంది. సరియైన కాపరులు మరియు నాయకులు సంఘము శరీరమువలే ఉండేటట్లు చూస్తారు. కానీ చాలామంది పాస్టర్లు మరియు నాయకులు ఇలా చెయ్యటము లేదు. నూటికి 80-90 శాతము మంది సంఘ సమావేశాలకు వస్తూ పోతూ వుంటారు. కానీ ఏవిధమైన పరిచర్యా భాధ్యతలు లేకుండానే ప్రేక్షకులవలె మిగిలిపోతారు. సంఘము ఇలా ఉంటే చాలా అనాతోగ్యకరంగా మరియూ బలహీనంగా వున్నట్లు ఒప్పుకోకతప్పదు.

**క్రీస్తు శరీరమైన సంఘము పక్షవాయువుకు గురి అయినట్లు ఉన్నదా!?** చాలా సంఘాలు మరియు సార్వత్రిక సంఘము (చాలా వరకు ) ఇలాగనే వున్నట్లు కనిపిస్తున్నది (నాకైతే – నేను ప్రభువు కృపనుబట్టి ప్రపంచములో చాలా ప్రదేశాలలో పరిచర్య చేసియున్నాను). మీరు ఏమంటారు? వున్నది ఉన్నట్లుగా అంగీకరించాలి కాబట్టి మీరు కూడా ఈ సత్యాన్ని ఒప్పుకుంటారని నేను భావిస్తున్నాను.

**దీనికి కారణము ఎవరు?** – మనమే (నాయకులము/కాపరులము) అనిపిస్తున్నది. మనము సంఘాన్ని గురించిన సత్యాలను బోధించటములో మరియు ఆప్రకారము సత్యులను ప్రోత్సహించటములో విఫలమవ్వడమే కారణమనిపిస్తున్నది (నాకయితే). మీరు ఏమంటారు??

**ఇప్పుడుమనము ఏమి చెయ్యాలి?** సంఘములో ప్రతి విశ్వాసికీ కనీసము ఒక్క కృపావరాన్ని దేవుడు ఇచ్చి యున్నారని, ఇచ్చినది ఉపయోగించటానికే నని, మరియు ప్రతి ఒక్కరు వారి వారి కృపావరాలను వుపయోగించవలెనని బోధించవలెను మరియు అలా ఉపయోగించటానికి అవకాశాలను కల్పించాలి. సంఘంలో ఇతరుల అవసరం లేని వారు ఎవరూ ఉండరు మరియూ ఎవరికీ అవసరం లేని వారుకూడా ఎవరూ ఉండరు. అలాగే అందరికీ అవసరమైన ఒకే వ్యక్తి కూడా ఎవరూ ఉండరు - సంఘంలోని వ్యక్తులు (శరీరములోని అవయవములవలె) ఒకరికొకరు అవసరమైనవారిగాను మరియూ ఒకరిమీద ఒకరు ఆధారపడేవారిగాను ఉంటారు అని బోధించి అలాంటి అవగాహనతో

జీవించేటట్లు చూడటం నాయకుల బాధ్యత. ఇలా చేసినప్పుడే సంఘము బలోపేతము అవుతుంది లేక ఆరోగ్యాన్ని పుంజుకుంటుంది. పాస్టర్లు మరియు నాయకులమైన మనము ఈవిషయాన్ని గురించి ఏమి చేస్తున్నాము? దేవుడు సంఘులో నాయకులను నియమించింది పని లేక పరిచర్య అంతా వాళ్ళే చెయ్యటానికి కాదు గాని వారి పరిచర్యను వారు చేస్తూ సభ్యులు అందరూ వారి వారి కృపావరములను ఉపయోగిస్తూ దేవుడు వారికిచ్చిన పరిచర్యాధర్మమును నెరవేర్చేటట్లు వారిని సంసిద్ధులనుగా చెయ్యటానికి (ఎఫెసీ 4: 11-13 – తెలుగులోకంటే ఇంగ్లీషులో అనువాదం సరిగా వుంది). ఆది సంఘములో క్రొత్త పరిచర్య ఒకటి అవసరమని గుర్తించిన ప్రధమశ్రేణి నాయకులు వారి పిలుపు మరియు కృపావరములను బట్టి వారు చేయవలసిన పనిని వారు ప్రాధాన్యతనిచ్చి చేయగలిగేటట్లు మరియూ యోగ్యులైన వేరేవాళ్ళు ఆ క్రొత్త పరిచర్యను చేసేటట్లు ఏర్పాటు చేసినట్లు మనము చూడగలము (అ. కా. 6).

**2. ఏ సంఘమైతే ఆత్మవరాలు వేర్వేరుగా (వైవిధ్యంగా) ఉంటాయని మరియు ప్రతి వ్యక్తికి (సభ్యునికీ/సభ్యురాలికీ) కనీసము ఒక్క వరమైనను ఇవ్వబడినదని గుర్తించి, ఉపయోగించుకొనుటకు పురికొల్పి, అవకాశములను కల్పించునో ఆ సంఘము ఆరోగ్యకరమైనది (ఎఫెసీ 4:7-12; రోమా 12:6-8; 1 కొరింథీ 12:4-12; 1 పేతురు 4:10, 11):**

పైన పేర్కొన్న వాక్య భాగములను మరియు మొదటి కొరింథీ 12-14 అధ్యాయాలను మనము చదివితే కృపా (లేక పరిచర్యా) వరాలను (లేక "ఆధ్యాత్మిక సామర్ధ్యాలు") గురించి మరియు సంఘ శ్రీయోభివృద్ధిని గురించి కొన్ని అద్భుతమైన సత్యాలను చూడగలము. ఈసత్యాలు సంఘము ఎలా ఉండాలని దేవుడు ఉద్దేశించాడో మనకు తెలియజేస్తాయి. అలా మన సంఘాలు వుండేటట్లు చూస్తే మనము మంచి నాయకులం మరియు 'మన సంఘాలను ఆరోగ్యకరమైన సంఘాలుగా కట్టినవారమౌతాము'.

i. ఆధ్యాత్మిక/కృపా/పరిచర్యా వరాలను/సామర్ధ్యాలను తన చిత్తానుసరంగా పంచి ఇచ్చేది ఆత్మ దేవుడే (1 కొరింథీ 12: 4, 7, 11), ii. వరాలు యేసు క్రీస్తు ప్రభుత్వం కిందనే ఇవ్వబడతాయి మరియూ ఆ విధంగానే వాటిని ఉపయోగించాలి (1 కొరింథీ 12: 3, 5), iii. సంఘములో ప్రతి విశ్వాసికి కనీసము ఒక్క కృపావరాన్ని/సామర్ధ్యాన్ని దేవుడు ఇచ్చి యున్నారు – ఏ కృపావరమూ లేని విశ్వాసి ఎవరూ ఉండరు (1 కొరింథీ 12: 7, 11), iv. విశ్వాసులందరిలోనూ తప్పక ఉండే/ఉండవలసిన వరము ఏదీ లేదు (1 కొరింథీ 12: 29, 30), v. కృపావరములను నమ్మకమైన గృహనిర్వాహకులంగా పరిచర్యలో ఉపయోగించ బద్ధులమైయున్నాము – ఉపయోగించకపోతే 'సోమరులమైన చెడ్డదాసులమువలె'

లెక్కచూసుకొనుటకు మన ప్రభువు తిరిగివచ్చినప్పుడు సిగ్గుపడవలసివస్తుంది (1 పేతురు 4: 10-11; 1 కొరింథీ 12:7; 14: 12, 26; 1 తిమోతి 4: 14; 2 తిమోతి 1: 6; మత్తయి 25: 14-30) మరియు బహుమానములను కోల్పోయేవారంగా మిగులుతాము, vi. కృపా/సేవా వరములను (లేక సామర్ధ్యాలను) ప్రభువు మహిమకొరకు మరియు అందరి మేలు(సంఘ శ్రేయోభివృద్ధి) కోసమేగానీ వ్యక్తిగతమైన లాభం/ఘనత కోసం ఉపయోగించకూడదు (1 కొరింథీ 12: 7; 14: 3-12, 19, 26; 10:33-11:1; 1 పేతురు 4: 10-11), vii. ఎవరికైనా ఉన్న ఒక సామర్ధ్యాన్ని (వరము/వరాలను) బట్టి తాను ఇతరులకన్నా గొప్ప అనుకోకూడదు (1 కొరింథీ 13: 4; 12: 21, 25; 4: 7), viii. విశ్వాసుల్లో పనిచేసే దేవుని ప్రేమ కృపావరాలన్నిటికంటే గొప్పది లేక శ్రేష్ఠమైనది (1 కొరింథీ 13: 1-13), ix. విశ్వాసులు కృపావరాలను/ఆధ్యాత్మిక సామర్ధ్యాలను ఆశించటంలో తప్పేమీ లేదు కాబట్టి ఆశించాలి (1 కొరింథీ 12: 31; 14: 1), x. ప్రవచనా వారం (లేక దేవుని మూలంగా పలకడం అనే వరం) అన్నిటికంటే గొప్ప వరం (1 కొరింథీ 14: 1), xi. కృపావరాలను ఉపయోగించడంలో విశ్వాసులు మర్యాదను మరియూ క్రమాన్ని పాటించాలి (1 కొరింథీ 14: 40). ఎందుకంటే పరిశుద్ధాత్మ/దేవుడు అల్లరికి కర్తకాడు గాని క్రమానికి కర్త (1 కొరింథీ 14: 33), మరియూ xii. విశ్వాసుల్లో లేక స్థానిక సంఘాల్లో ఐక్యత/ఏకీభావాన్ని పెంపొందించడానికే గానీ వారిని చీల్చడానికి కాదు దేవుడీ కృపా లేక పరిచర్యా వరాలను (సామర్ధ్యాలను) ఇచ్చేది (1 కొరింథీ 12:25). కాబట్టి ఇప్పుడు మనము ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొనుటను గురించి అధ్యయనం చేద్దాం.

**3. ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొనుట యందు ఆసక్తి కలిగి కాపాడుకొను సంఘమే ఆరోగ్యకరమైన సంఘము (ఎఫెసీ 4: 1-6; 1 కొరింథీ 12: 13, 27; యోహాను 17: 11, 20-23):**

i. ఐక్యత పౌలుకు మరియు క్రీస్తు ప్రభువుకు ఎంత ప్రాధాన్యమైనదో గమనించాలి (v. 3; **యోహాను** 17: 11, 20-23) – పౌలు భక్తుడు ఖైదీగ ఉన్నప్పటికీ తనకేమి జరుగబోతుందో అనే దానికంటే సంఘములో ఉండవలసిన ఐక్యతను గురించి ఎక్కువ శ్రద్ధ కలిగి ఆత్మ దేవుని ప్రేరేపణతో ఈవిషయాన్ని ప్రయోగా త్మకమైన (practical) విషయాలలో ప్రాధాన్యమైన మరియు ప్రధమమైనదిగ ఎంచి (first point on the agenda) మొదటి ఆరు వచనాలలో దృష్టి దీనిమీదనే కేంద్రీకరించాడు. క్రీస్తు ప్రభువు కూడా గెత్సేమనే వనములో తానప్పగింపబడబోవు రాత్రి మరియు ఆయన సిలువమీద చనిపోబోతున్న రోజుకు ముందు రాత్రి మూడుసార్లు తన శిష్యుల ఐక్యత (మరియు వారిద్వారా ఆయనను నమ్మే

వారందరి ఐక్యత) కొరకు ప్రార్థన చేసినట్లు మనము గమనించగలము (యోహాను 17: 11, 20-23). దేవుని దృష్టిలో మన ఐక్యత ఇంత ప్రాముఖ్యమైనదైతే, దీనికి మనమెంత ప్రాధాన్యత నిస్తున్నాము? ఐక్యతను కాపాడటానికి మనమేమిచేస్తున్నాం?

ii. ఈ ఐక్యత పరిశుద్ధాత్మ వలన కలిగినది (v. 1; 1 కొరింథీ 12: 13, 27) –

iii. ఈ ఐక్యత పరిపూర్ణంగా వుండవలసినది మరియు దీనికి పునాది త్రిత్వము (vv. 4-6) –

iv. ఈ ఐక్యతను కాపాడుకొనుటకు సర్వ కృషి/ప్రయత్నములు చెయ్యవలసివున్నది (v. 1) -

v. ఈ ఐక్యతను కాపాడుకొనుటకు కొన్ని లక్షణాలు అవసరము (v. 2-3) –

vi. ఈ ఐక్యత మనము కలిగివుంటే లోకము క్రీస్తు ప్రభువు పరలోకమునుంచి వచ్చిన రక్షకుడని నమ్మటానికి దోహదం అవుతుంది (యోహాను 17: 11, 21-23) –

vii. ఈ ఐక్యతను సత్యము కొరకు కాక మరి ఏ కారణముచేతనైనా పాడు చేస్తే అట్టివారు సాతాను సంబంధులవుతారు (యోహాను 17: 11, 21-23) -

ఈ ఏడు విషయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి వీటిని మన సంఘాలలో బోధించి వీటి ప్రకారం సంఘ జీవనం మరియు పరిచర్య ఉండేటట్లు మనం జాగ్రత్తలు తీసుకుంటే మనం మంచి నాయకులమవుతాం మరియు మన సంఘాలను ఆరోగ్యవంతమైన సంఘాలుగా తీర్చిదిద్దగలుగుతాం. ఇప్పుడు చివరిగా మనం సంఘమునకు దేవుడిచ్చిన వేర్వేరు విధములైన గుర్తింపును గురించి అధ్యయనం చేద్దాం.

**4. సంఘమునకు దేవుడు ఇచ్చిన వేర్వేరు విధములైన గుర్తింపు (identity) లేక సంఘమునుగురించి దేవుడిచ్చిన వేర్వేరు వివరణలు (1 పేతురు 2: 4-12):**

i. పరిశుద్ధ యాజకులు (5), ii. రాజులైనయాజక సమూహము (9), iii. ఆత్మ సంబంధమైన మందిరము (5), iv. పరిశుద్ధ జనము (9), v. ఏర్పరచబడిన వంశము (9), vi. దేవుని సొత్తైన ప్రజ/కనికరింప బడిన దేవుని ప్రజలైన వారు (10), vii. పరదేశులు మరియు యాత్రికులు (11).

వీటినన్నిటిని సంగ్రహంగా మరియు సంక్షిప్తంగా (కలిపి) చెప్పాలంటే, దేవుడు సంఘానికి రెండు రకములైన గుర్తింపులు ఇచ్చారు (ఇవి మనము క్రీస్తులో దేని కొరకు ఏర్పరచుకోబడ్డామో తెలియజేస్తున్నాయి): సంఘము లేక దేవుని ప్రజలు i) ఆరాధించు

ప్రజలు, మరియు ii) సాకులైన ప్రజలు. 'విశ్వాసులందరూ పరిశుద్ధమైన మరియు రాజులైన యాజక సమూహమునకు చెందినవారే' కాబట్టి అందరూ ఏదో ఒక విధంగా యాజక ధర్మాన్ని నిర్వర్తించ బద్ధులై యున్నారు.

ఆరోగ్యకరమైన సంఘము ఇలాంటి అవగాహన కలిగి దేవుని సహాయముతో ఇలా ఉండటానికి ప్రయత్నము చేస్తూ ఇవ్వబడిన గుర్తింపునకు/పిలువబడిన పిలుపునకు (ఎఫెసీ 4:1) తగినట్లుగా వుంటుంది. ఈ విషయాలను బోధించవలసిన బాధ్యత మనమీదనే వున్నది. సంఘములోనున్న విశ్వాసులనందరిని ఆరాధించు మరియు సాకులైన వారిగా తీర్చి దిద్దవలసిన బాధ్యత పాస్టర్ల మీద మరియు నాయకులమీద వున్నది. ఇలా మనం చెయ్యకపోతే సంఘము అనారోగ్యంగా మరియు బలహీనంగా ఉండటానికి మనమే కారణమౌతాము. కాబట్టి మనమందరము ఈ ఏడు విషయాలను అధ్యయనము చేసి మన సంఘాలలో క్రమంగా మరియూ స్పష్టంగా బోధించ-నేర్పించ బద్ధులమైయున్నాము. అప్పుడే సంఘములు ఆరోగ్యకరంగా వుండటానికి అవకాశము వుంటుంది.

**<u>ముగింపు</u>:** ఇప్పటివరకూ మనము జీవము గల మరియు ఆరోగ్యవంతమైన సంఘమును గురించి చూసిన సత్యాలు ఒకరకంగా ఆది సంఘములో చూడగలము (అ. కా. 2:42-47 మరియూ గ్రంథమంతా చదవాలి). ఆది సంఘము <u>i</u>. విశ్వసించినవారి సమూహము (2: 44; 3: 32), <u>ii</u>. ఐక్యత గల సంఘము (2: 14, 44-46; 3: 24, 32), <u>iii</u>. నేర్చుకొనే లేక అపోస్తలుల బోధయందు వర్ధిల్లుచున్నసంఘము (వ. 42; 11: 25, 26), <u>iv</u>. ప్రేమ-శ్రద్ధ గల సంఘము లేక సహవాసమందు వర్ధిల్లుచున్నసంఘము (వ. 42-44; 4: 32-37), <u>v</u>. ఆరాధించు సంఘము (వ. 42, 46), <u>vi</u>. సాక్ష్యమిచ్చు/సువార్తీకరించు సంఘము (1: 8; 2: 32, 40, 3: 15, 4: 4, 31, 33; 5: 42; 8: 1-8, 40), మరియూ <u>vii</u>. ఎదుగుచున్న సంఘము (2: 41, 47; 4: 4; 5: 14; 6: 7; 8: 34-40; 9: 1-10, 31; 10: 27-48).

అపోస్తలుల కార్యములు గ్రంథములో మనకు కనిపించే ఆది సంఘము **'విశ్వాసుల సంఘము'** ('విశ్వాసులు' అనే పదం 13 సార్లు వాడబడింది). ఆ విశ్వాసులే 'క్రీస్తు శిష్యులు' గా గుర్తింపబడ్డారు మరియు పిలువబడ్డారు ('శిష్యులు' అనే పదం 26 సార్లు వాడబడింది). అంటే ఆది సంఘము ప్రాథమికంగా **'శిష్యుల సంఘము'**. ఆ శిష్యులే క్రీస్తు బోధనలను అనుసరించి క్రీస్తువలె జీవించుచున్నప్పుడు ఇతరులచేత 'క్రైస్తవులు' అని పిలువబడ్డారు (ఈ పదం రెండు సార్లు వాడబడింది). ఆది సంఘము యొక్క ప్రాధాన్యత సువార్తను ప్రకటించుట మరియు శిష్యులను చేయుట అనే సత్యం అపోస్తలుల కార్యములు గ్రంథములో మనకు స్పష్టంగా కనిపిస్తుంది. మన సంఘాలు కుడా **'ఆది సంఘము'** వలే జీవము గల,

ఆరోగ్యవంతమైన, బలమైన మరియూ ఎదిగే (ఆధ్యాత్మికంగా మరియూ సంఖ్యాపరంగా) సంఘములుగా ఉండేటట్లు తీర్చిదిద్దటానికి (శిష్యులతో కూడిన మరియూ శిష్యులను చేసే సంఘాలు) దేవుడు మనకు సహాయము చెయ్యటానికి ఎల్లప్పుడూ సద్ధంగానే ఉంటాడు. ఆ సహాయాన్ని ఇష్టపడి పొంది ఆరోగ్యవంతమైన తెలుగు క్రైస్తవ సంఘాలను కట్టటానికి కృత నిశ్చయత చేసికొందాం మరియూ ఈ పనికోరకు మనలను మనము ప్రభువుకు సమర్పించుకొందాం లేక పునః ప్రతిష్ఠించుకుందాం.


తెలుగు క్రైస్తవ సంఘము - కువైట్
కమిటీ సభ్యులు

# NAVA BHARATH HIGH SCHOOL(EM)

69 -3A-24, Mother Teresa Street, Andrewsnagar, New Gaigolupadu, Kakinada-533003, East G. Dt., A.P.



A SCHOOL THAT TAKES THE ENTIRE RESPONSIBILITY OF YOUR CHILD

**43 Years of Glorious Grace**

**Salient Features** : *A reputed & oldest EM School in Kakinada City. *A Christian Minority EM School, *Experienced Trained Faculty dedicated to value based education. *Prepares pupils for National & International Competitions. *Lingua phone English Course with Projector. *Special coaching for backward students. *Excellent School Choir/ Bible Club. * Abacus Maths Classes. *100% Results. *No donations. *No Admission Fees.

Founders: Late Mr. & Mrs. J. ISRAEL ANDREWS

Manager & Correspondent: Mrs. J. ESTHER RANI MULLER

e-mail: ermuller2000@gmail.com navbharatphsemkkd@gmail.com 9441754638, 0884-2348676

## ANDREWS BAPTIST CHURCH

69-3A-24, Mother Teresa Street, Andrewsnagar, New Gaigolupadu, Kakinada-533003, East G. Dt., A.P.

## ANDREWS BEREAN CHURCH

MOTHER TERESA STREET, ANDREWSNAGAR, NEW GAIGOLUPADU, KAKINADA-3

( Fecilitator of St.Paul's Study And Research Centre,Hyderabad )

A degree ( B.A./M.A. ) in Christian studies through external study. Approved by UGC – AICTE –DEC

( Courses (C.Th . 1 yr. & G.Th. 2 yrs.) affiliated with Transworld Ministries, USA )

Great is Your faithfulness... Lam 3:24

# MARANATHA PRAYER HOUSE






**ANARKALI, POST BOX NO:708, HADDO POST, PORT BLAIR. PIN :744102**

**ANDAMAN & NICOBAR ISLANDS,INDIA**

**CELL:+919434274765, +919933227765**

**Email:** georgemuller2013@gmail.com georgemuller_pb@yahoo.com

## *Greetings and Good Wishes to GTCM Regional Conference, Port Blair*



**Bro. ALAMURI VIJAYARATNAM & EMMI KUMARI**

GETHSEMANE BIBLE MINISTRIES
12-16-10 A, GETHSEMANE, Gandhi Nagar, NIDADAVOLE – 534301, W.G.Dt. A.P.
Phone: +91 8813 225355, Mobile: +91 97032 46880

*Dr. Issac Alamuri & Jyothi* New York, USA

*Mr. Daniel Dande and Sarah Padmaja*, Boston, USA

*Mr. Joseph Alamuri & Bhagyalatha*, Mumbai

*Mr. Prasanna Kumar & Ruth Pankaja*, Mangalore

## Greetings and Good Wishes to GTCM Regional Conference, Port Blair



**Mrs. & Mr. K. Chandra Sekhar & Family**

PEFCOC Church, Rajahmundry.

# Greetings in the name of our Saviour and Lord Jesus Christ.



It is indeed a privilege to greet the delegates of GTCM Regional Conference held in Port Blair. It gives me an immense pleasure to learn that GTCM is working towards empowering the local church and restoring the values of Love and witness on the Biblical Principles. It's my prayer and desire that the Conference may be held for the glory of God and for the spiritual growth of Telugu Church.


*Y. S. Prakasha Rao*
Retd. Senior R.I.
Muncipal Corporation, Kakinada
Andhra Pradesh, India.

# TELUGU CHRISTIAN MINISTRIES INDIA

TCM AIMS

## EVANGELISM







CHURCH PLANTING



PASTORS SEMINOR



PASTORS SUPPORT



ORPHANAGE HOME



OLD AGE HOME



MINISTRY AMONG LEPROSY



HELPING HAND THROUGH CLOTH SHOWROOM & RESTAURENT


**Pallem Yesuratnam, Founder,**
Telugu Christian Ministries - India
Marripudi (Post), Rangampeta (M), East Godavari Dist - 533 437
Andhra Pradesh - INDIA

E-mail ID : tcm@tcm-india.com, www.tcm-india.com,
teluguchristianministries@gmail.com,
Skype : teluguchristianministries - INDIA
Cell No. : 00918885011222

# Dr. Gadde Sudha Livingston Charitable Trust

**6/13A, Brodipet, Guntur, A.P., India**
**Cell: 9502748921, 00965-66472850**

There is Hope !
An initiative of
Telugu Christian Congregations Kuwait

## The Love of a Mother.......... to those who are deprived of it.

Destitute children ignored by a society, often end up being disowned by their kith and kin, exploited by criminal elements, abused by the lecherous or resort to begging or crime at a tender age in their fight for survival. The result: they grow up into criminals, social outcasts, vagabonds and a curse to the society.

The onus to shape these unfortunate children into responsible good citizens, lies with every one of us whom God has blessed to be in a better position. God has blessed us, so that we could be a blessing to the lesser fortunate. Many times, we have the desire to do something for such underprivileged, but do not know how.

Dr. Gadde Sudha Livingston Charitable Trust is a non-profit Trust, established with the sole aim of embracing and saving such poor children from being destroyed and transforming them into a blessing to the society by ingraining education, character and spirituality into them. The trust aims to demonstrate the cherished motherly love and care of the late mother Smt. Sudarshanam Gadde, to such children.

The Bible says "And whoever receives a little child like this in my name receives me." (Matthew 18:6) and "Religion that is pure and undefiled before God, the Father, is this: to visit the fatherless and widows in their affliction, and to keep oneself unstained from the world " (James 1:27). Now, there is an opportunity for the kind-hearted and hope for the hopeless.

To ignore when such an opportunity is available, is but disobedience to God's word. As such, we are putting together all our resources to help save and reform such children. Wouldn't you also like to be a partner in this blessed endeavor?

### Trust Objectives

- To establish Institutions, Children's Welfare Homes, Hostels, Educational Centers, Vocational & Skill Training Centers and Bible Colleges for destitute children, irrespective of their caste, creed or religion.
- To construct and maintain Children's Welfare Homes with free housing units for the destitute children, Dining Hall and Central Kitchen for preparing and serving free, nutritious food to the resident children.
- To construct Prayer Halls and Sports facilities in the Trust property, for the spiritual and physical development of the resident children.
- To establish Old Age Homes, Medical Centers and Rehabilitation Centers.
- To undertake relief and rehabilitation activities for the victims of famine, flood and other natural calamities.
- To contribute to the development of the poor, downtrodden and underprivileged people in urban, slum and rural areas.



Rev. Dr. Livingston Gadde
Managing Trustee

**For Donations & Contributions:**
**Dr. Gadde Sudha Livingston Charitable Trust**
Bank A/C No.: 02230210002780, UCO Bank, GUNTUR
IFSC Code: UCBA0000223; Online Contributions can be made at: www.sudhalivingston.org.

# గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్

  

## జి.టి.సి.ఎం.పరిచయం

**సంస్థాపకులు:** రెవ. డా. లివింగ్‌స్టన్ గద్దె, కువైట్

**జి.టి.సి.ఎం. సంస్థాపన:** 1999.

**పోషకులు :** రెవ.డా. లివింగ్‌స్టన్ గద్దె, కువైట్: డా.డేవిడ్ చిగురుపాటి, యు.ఎస్.ఏ: డా. జోసఫ్ పాతూరి, యు.ఎస్.ఏ.

**విశిష్టత:** ప్రపంచ వ్యాప్తంగా విస్తరించియున్న తెలుగు క్రైస్తవ సంఘాలనూ, సహవాసాలను ఆత్మీయంగా పటిష్ఠ పరచడానికి ఏర్పాటు చేయబడిన ఏకైక సంస్థ.

**దర్శనం:** ప్రపంచ వ్యాప్తంగా నున్న తెలుగు క్రైస్తవులను, సంఘాలను, సహవాసాలను ప్రభువు ఏకైక కార్య సిద్ధి - "సర్వ సృష్టికి సువార్త" కు ప్రభావితం చేయడం, తగిన విధంగా సంఘటిత పరచడం. మనము కట్టుటకు పూనుకొందము రండి. నెహెమ్యా 2:18.

ఆయన శిరస్సయి యున్నాడు, ఆయన నుండి సర్వ శరీరము చక్కగా అమర్చబడి, తనలో నున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలము చేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసి కొనుచున్నది. ఎఫె 4:16

**లక్ష్యాలు:** విశ్వాసుల మధ్య, డినామినేషన్ల మధ్య అడ్డుగోడలు తొలగించి, దేవుని ఇంటి నిర్మాణంలో ఒకరికొకరు విలువ నిచ్చుకొంటూ ఐక్యతకు

1. సాదృశ్యమైన సార్వత్రిక సంఘ సంఘీ భావాన్ని ఉద్ధరించాలి. 1 కొరింథీ 3:4-9, ఎఫెసీ 4:1-6.
2. క్రీస్తు శరీరం నిర్మించబడేలా విశ్వాసులకు సేవా కార్యక్రమాల విషయంలో శిక్షణ ఇవ్వాలి. 2 తిమోతి 2:1.
3. క్రీస్తు మహా ఆజ్ఞను నెరవేర్చే దిశగా తెలుగు వారిని ప్రోత్సహించాలి. మత్తయి 28:19, 20.

**సంబంధాలు:** స్థానికంగానూ, ప్రపంచ వ్యాప్తంగానూ ఉన్న తెలుగు క్రైస్తవ సంఘాలతో, సహవాసాలతో జి.టి.సి.ఎం. సత్సంబంధాలను కలిగి వుండడానికి ఆశ పడుతుంది.

1. జి.టి.సి.ఎం. అన్ని డినామినేషన్ల సంఘాలతోనూ, సహవాసాలతోనూ సత్సంబంధాలు కోరుకొంటూ, కలిసి పని చేయడానికి, ఆరోగ్యవంతమైన సంఘ నిర్మాణ దిశగా సహకరించి, ప్రోత్సహించడానికి భారం కలిగి వుంది.
2. ప్రపంచ వ్యాప్తంగా వున్న తెలుగు సంఘాల్లో, సహవాసాల్లో ఐక్యత ను పెంపొందించే విధంగా కార్యక్రమాలనూ, కాన్ఫరెన్సులనూ, టీచింగ్, ట్రైనింగ్‌ప్రోగ్రామ్స్‌నూ ఏర్పాటు చేస్తుంది.
3. సంఘాలను స్థాపించదు. సంఘాలతో కలిసి పనిచేస్తుంది.

- ★ ఈ భారాన్నీ, బాధ్యతనూ పంచుకోవడం మీకందరకూ ప్రభువిచ్చిన బాధ్యత అనుకొంటే మీ ద్వారా అనేకానేక కార్యక్రమాలు ప్రభువు తన మహిమ కొరకు మిమ్మల్నుంచిన ప్రాంతంలో జరపవచ్చు.
- ★ దైవాత్మ ప్రేరేపిస్తే, ఇంకా తెలుసుకోవాలని ఆశ కలిగితే, 'నేనేవిధంగా సహకరించగలను' అనే కాంక్ష జనిస్తే మమ్మల్ని సంప్రదించండి.
- ★ విస్తృతంగా సదస్సులూ, మినీ కన్వెన్షన్లూ జరపాలనీ, తెలుగు క్రైస్తవ లోకం పొందిన దైవాశీస్సులకు కృతజ్ఞత కలిగి ప్రభువుకు ఉపయుక్తంగా ఉండాలనీ ఆశిద్దాం.
- ★ మీ సంఘాల్నీ, సహవాసాల్నీ, స్నేహితుల్నీ మాకు పరిచయం చేయండి. మీ ప్రాంతంలో మీ ద్వారా మీతో పనిచేయడానికి మేం సిద్ధం.
- ★ ఈ సువిశాల మహా ప్రపంచంలో మీరెక్కడికి రమ్మన్నా వస్తాం. మీ చుట్టూ వున్న ప్రజల ఆత్మీయ దాహం తీర్చడానికి సహకరిస్తాం.
- ★ జి.టి.సి.ఎం. మీ భాగస్వామ్యాన్ని కోరుకొంటోంది. పరిచర్యకు ఆర్థికంగా సహకరించాలనుకొంటే, ఈ బృహత్పరిచర్యలో పాలి భాగస్థులు కావాలనుకొంటే-
- ★ మీ కానుకలను అందించడానికి అనువుగా మా బ్యాంక్ ఎకౌంట్ నంబర్ ఇది -- ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, ఎం.జి. రోడ్ బ్రాంచి, విజయవాడ. ఎకౌంట్ నెం. 10812010053080.
- ★ మీ చెక్స్ 'Global Telugu christian Ministries' పేరున రాయండి.
- ★ ప్రార్థించకుండా ప్రభువు పనికి పూనుకోలేం. -- ప్రార్థిద్దాం!
- ★ సంకల్పించకుండా సంకల్ప సిద్ధి కలుగదు. - సంకల్పిద్దాం!

మీరు మమ్మల్ని సంప్రదించడానికి మా అడ్రస్ : రెవ. ప్రియనాథ్ రూఫస్, ఎక్సిక్యూటివ్ డిరెక్టర్
11-115, చావరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007 ఆ.ప్ర. ఫోన్స్: ఎక్సిక్యూటివ్ డిరెక్టర్ 09494908413
Email : rufus1410@gmail.com. Website: www.gtcm.org. మానేజర్ 0866- 2555687, 9866083001.